మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 05.06.2026 | సంపుటి : 01 | సంచిక : 150 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 05.06.2026 | Volume : 01 | Issue : 150 | Pages : 12 | Cost : 2/- |







## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- వర్షాభావంపై సన్నద్ధం చేయండి
- వ్యవసాయాధికారులకు మంత్రి తుమ్మల సూచన



2లో

# పాలమూరు ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

- పలు ప్రాజెక్టులను ఏరియల్ సర్వే చేసిన సిఎం
- ప్రాజెక్టుల స్థితిగుతలపై అధికారులతో ఆరా





**మహబూబ్‌నగర్,జూన్ 4 :** ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోమశిలలో ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

మిగతా2లో...



## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

- నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు
- రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం
- సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్ 4 :** మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేట

మిగతా2లో...



## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

- కెఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు
- ఆస్తి, ప్రాణనష్టంపై అందని వివరాలు
- రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు
- అమీర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

**హైదరాబాద్,జూన్ 4 :** హైదరాబాద్ అమీర్‌పేటలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ - 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు

మిగతా2లో...

## కేరళను తాకినా నైరుతి రుతుపవనం

- మరో వారం రోజుల్లో తెలంగాణకు రాక



**తిరువనంతపురం,జూన్ 4 :** ఇంతకాలం మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలి గించేలా చల్లని కబురు వచ్చేసింది. కేరళకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దాంతో కేరళ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు

మిగతా2లో...

## ఇండియా కూటమికి బీటలు

- 8వ తేదీ ఇండీ కూటమిని బహిష్కరించిన డిఎంకె
- హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల



**న్యూఢిల్లీ,జూన్ 4 :** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళ నాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణా మాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా2లో...

## ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలి

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్



2లో

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

- ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం
- అఖిలపక్ష భేటీలో కమిటీ చైర్మన్ కేశవరావు



**హైదరాబాద్,జూన్ 4 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమ కారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని

మిగతా2లో...



## సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

- గాంధీ ఆస్పత్రికి తరలింపు

**హైదరాబాద్,జూన్ 4 :** శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. గురువారం సూడాన్ నుంచి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి.. ఎయిర్‌పోర్టులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన

మిగతా2లో...

## ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో మరో విషాదం

వివరాలు 2లో

- ఒకే కుటుంబానికి చెందిన 8మంది దుర్మరణం






## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్

ఎయిర్ పోర్టుకు 1580 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధమైన రాష్ట్ర సర్కార్

2లో

# ఇండియా కూటమికి బీటలు

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది.

జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం-ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే - కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమికి డీఎంకే భారీ షాక్ ఇచ్చినట్లు అయింది.

# ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో మరో విషాదం

**న్యూఢిల్లీ,జూన్ 4**

దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లో గల ఫ్లోరిష్ స్టే రెస్టారెంట్‌లో బుధవారం ఉదయం జరిగిన ఘోర అగ్ని ప్రమాదం ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతిచెందడం తీవ్ర విషాదాన్ని నింపింది.గురుగ్రామ్‌లోని సెక్టార్ 46కు చెందిన వివేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్.. మ్యాక్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన తండ్రిని పరామర్శించేందుకు ఢిల్లీ వెళ్లారు. ఆయనతో పాటు తల్లి ప్రేమ్ లత, భార్య తర్జనీ అగర్వాల్, ఇద్దరు కుమార్తెలు జివిషా, వారియా, మరో ముగ్గురు బంధువులూ ఉన్నారు. వీరంతా బస చేసేందుకు.. ప్రమాదానికి గురైన ఫ్లోరిష్ స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్‌లో 2 గదులను బుక్ చేసుకున్నారు. వీరు అల్పాహారం తీసుకుంటుండగా ఒక్కసారిగా ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబంలో ప్రాణాలతో మిగిలిన ఏకైక వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వివేక్ అగర్వాల్ తండ్రి రాధేశ్యామ్ అగర్వాల్(80) మాత్రమే. ఒకే కుటుంబంలోని 8 మంది మరణించడంతో గురుగ్రామ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా.. డీఎన్‌ఏ టెస్టుల అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 8:30 గంటలకు ఆ రెస్టారెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇరుకైన భవనం కావడంతో వేగంగా మంటలు వ్యాపించాయి. ఎంట్రీ, ఎగ్జిట్ ఒకేచోట ఉండటంతో అందులో ఉన్నవారు తప్పించుకునేందుకు వీలులేకుండా పోయింది. ప్రమాద సమయంలో అందులో సుమారు 40 మంది ఉన్నట్లు సమాచారం. వారిలో 21 మంది చనిపోగా.. కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు కిటికీలు, భవనం పైనుంచి దూకి తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో విదేశీయులే ఎక్కువ మంది ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా నుంచి చికిత్స కోసం అక్కడికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఢిల్లీ ప్రభుత్వం బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద ఆ హోటల్‌కు లైసెన్స్ మంజూరు చేసింది. దీని ప్రకారం.. ఆ ప్రాపర్టీలో 6 గదులకే అనుమతి ఉండగా.. బేస్‌మెంట్‌లోని కొన్ని గదులతోపాటు మొత్తం 25 గదులతో ఆ రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

# పాలమూరు ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా ఏరియల్ సర్వే నిర్వహించారు. ముఖ్యమంత్రి , మంత్రుల బృందం పాలమూరు జిల్లాలోని పలు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఆకాశ మార్గం ద్వారా క్షుణ్ణంగా పరిశీలించింది. ముఖ్యంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా-భీమా నదులపై ప్రతిపాదించిన నూతన బ్యారేజీల స్థలాలు, , జూరాల ప్రాజెక్టు డ్యామ్‌ను సీఎం రేవంత్ రెడ్డి వీక్షించారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గ పరిధిలోని కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ పథకంలో అత్యంత కీలకమైన కాత్రేవుపల్లి పంప్ హౌస్ వద్ద జరుగుతున్న పనుల నిర్మాణ శైలిని, పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వీక్షించారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టు ఎంతో కీలకం కానుండటంతో దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రుల బృందం కూడా ప్రాజెక్టుల వారీగా ఉన్న అడ్డంకులను తొలగించి, పనులను త్వరగా ముగించాలని అధికారులకు సూచించింది.

# మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేంద్రర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.ఏసీబీ ట్రాప్ ఆయిన అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్ల రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు.÷-రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రొక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ పక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.




# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్

**ఆదిలాబాద్,జూన్ 4** ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది . ఎయిర్ పోర్టుకు 1580 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధమైన రాష్ట్ర సర్కార్ ప్రతిపాదన లేఖను రక్షణ శాఖ జాయింట్ సెక్రెటరీ మహంతికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లేఖ పట్ల సానుకూలత తెలిపింది కేంద్రం. రక్షణ శాఖ చెందిన 400 ఎకరాలు, ప్రభుత్వం ఇచ్చే1580 ఎకరాలు కలిపి1980 ఎకరాల్లో ఎయిర్ ఫోర్స్ స్టేషన్, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సానుకూలంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. కేంద్రం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై సానుకూలంగా ఉన్న ప్రధాని మోడీ, సీఎం రేవంత్ కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు వేగంగా వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భవనంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా కొనసాగాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందనే విషయంపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా అమీర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమీర్‌పేట- ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

# కేరళను తాకినా నైరుతి రుతుపవనం

(మొదటి పేజీ తరువాయి)

కురుస్తున్నాయి. ఇక అక్కడ ఇనుంచి తమిళనాడు, కర్నాటక,ఆంధ్రాలకు విస్తరిస్తాయి. మరో వారంలోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ తేదీననే నైరుతి రుతపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగా అంచనా వేసింది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందులయ్యాయి. కాగా రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో అటు తమిళనాడులోని 15 జిల్లాల్లోనూ రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక జారీచేసింది. ఇదిలావుంటే.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్-సెప్టెంబర్) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటుతో పోలిస్తే 90శాతం వర్షమే ఈ సీజన్‌లో కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితులు ఆవిర్భవిస్తున్నాయని, జూన్‌లో ఇవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో మాత్రం బలంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

# సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

(మొదటి పేజీ తరువాయి)

స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించిన వైద్య సిబ్బంది వెంటనే అప్రమత్తయ్యారు. గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి సీసీఎంబీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలి

**జగిత్యాల,జూన్ 4 :** రాష్ట్ర ప్రజానికంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. వానకాలం పంట సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతున్నా గాని ప్రభుత్వానికి ముందస్తు కార్యచరణ ప్రణాళికను ఇంకా తయారు చేసుకోలేదని వెల్లడించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట రుణాలకు సంబంధించి కార్యచరణను ఇంకా రూపొందించ లేదని ఆరోపించారు. కనీసం ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా మూడు సంవత్సరాల కాలంలో ఆరు పంటలు పండాయని, ఇందులో ఎన్ని పంటలకు రైతు భరోసా కల్పించారో ఆయన ఆత్మకే తెలుసని విమర్శించారు. ధాన్యం సేకరణపై కాంగ్రెస్ , బీజేపీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతు గురించి ఆలోచించడం లేదని విమర్శించారు. పప్పు దినుసులు, నూనె గింజలు పండించాలని సలహా ఇస్తున్న ప్రభుత్వం వాటికి ఏ విధమైన ప్రోత్సాహం కల్పిస్తుందో చెప్పడం లేదని పేర్కొన్నారు. కోతుల బెడద నుంచి పంటలను కాపాడేందుకు కోతుల పునరుత్పత్తి నిలుపుదల కేంద్రాన్ని జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలని, తక్షణమే రైతుకు సోలార్ ఫెన్సింగ్ 50 శాతం రాయితీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో యూరియా అందుబాటులో లేదని, యూరియా యాప్‌ను తొలగించి నేరుగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**హైదరాబాద్,జూన్ 4 :** వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఖాళీ స్థలాల్లో ఎ÷-లాంటేషన్ లేదా లీజు ద్వారా ఆదాయం సమీకరణ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఫెర్టిలైజర్ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు కురిపించిందని చెప్పారు. తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్ అమలుకు తెలంగాణను పైలట్ రాష్ట్రంగా ఎంపిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యాప్ సమర్థ అమలుకు రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.

# నర్సింపేట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్‌వెల్ తవ్వకాలకు శ్రీకారం కూటమి నాయకుల ఆధ్వర్యం లో







**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూన్ 4.**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం వెంకటాయపాలెం పంచాయతీ పరిధిలోని నర్సింపేట గ్రామంలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి ఎద్దడి సమస్యను గ్రామస్థులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజల తరపున భీమయ్య, కన్నయ్య (పటేల్), బాలరాజు, వాణి తదితర మహిళలు మరియు గ్రామస్తులు కూటమి నాయకులతో కలిసి కూనవరం మండల ఎంపీడీవో గారిని కలిసి సమస్యను వివరించారు.గ్రామ ప్రజల సమస్యపై స్పందించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, ఈరోజు నర్సింపేట గ్రామంలో కొత్త బోర్‌వెల్ తవ్వకాలు మరియు మడకం చిన్ని పైప్‌లైన్ ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్ని మడకం, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రవి కిషోర్, గ్రామ శాఖ అధ్యక్షులు రవిచంద్ర ప్రసాద్, బూత్ ఇన్‌చార్జ్ ఆసు కన్నయ్య, మడకం శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పరిటాల వెంకన్న, సోడే రమేష్, మేడం బాబు కిచ్చా నవీన్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్న ఎంపీడీవో గారికి, Rws భాను ప్రకాష్ గారికి సంబంధిత అధికారులకు మరియు కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త బోర్‌వెల్ ఏర్పాటు ద్వారా గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

# అందనంత ఎత్తుకు అందకుండా పోయిన అపరంజి

- రోజురోజుకు ఎగబాకుతున్న బంగారం వెండి ధరలు
- పెరిగేది కొండంత తరిగేది గోరంత



**మంథని నియోజక వర్గం, జూన్ 4, ప్రజావాణి:**సమాజంలో బంగారానికి అపారమైన విలువ ఉన్నది. బంగారం ఉంటే మనిషికి భరోసా ఉంటుంది.బంగారం కొంగు బంగారం అయ్యింది. పుత్తడి రేటు చిత్తుచిత్తు అయింది. కనకం కాటు వేసే రీతిలో చూస్తోంది. హేమం ముందు సామాన్యుడి సంపాదన హీనం అయ్యింది. అపరంజి ధర ఆకాశంలో కూర్చుంది. పేదలకు బంగారం కొనడం భారం అయింది. ముక్కుపుడక కూడా చేయించుకోలేని స్థాయిలో బంగారం ధర భగ్గు మంటుంది.

గణనీయంగా పెరిగిన బంగారం వెండి ధరలు

దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు మరోసారి ఎగబాకాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, డాలర్-రూపాయి మారకపు విలువల్లో మార్పులు వంటి కారణాలతో విలువైన లోహాల ధరలు గణనీయంగా పెరిగాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులు, పెట్టుబడిదారులు తాజా ధరలపై దృష్టి సారిస్తున్నారు. క్యాప్స్ గోల్డ్ వెబ్సైట్ ప్రకారం హైదరాబాద్లో క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ. 1,00,470కు చేరింది. విజయవాడ, విశాఖపట్నం, ప్రొద్దుటూరు మార్కెట్లలో అదే పరిమాణంలోని బంగారం రూ.1,60,370 వద్ద నమోదైంది. గత రోజు ధరతో పోలిస్తే 24 క్యారెట్ల బంగారం ధరపై రూ.1,120 మేర పెరుగుదల కనిపించింది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,43,190గా ఉంది. బంగారం ధరల పెరుగుదలతో పాటు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో కిలో వెండి ధర రూ.2,69,731కు చేరింది. గత ట్రేడింగ్ సెషన్లో రూ.2,65,950గా ఉన్న వెండి ధర ఒక్కరోజులోనే రూ.3,781 పెరగడం గమనార్హం. ఇటీవల కాలంలో వెండి ధరలు కూడా బంగారం తరహాలోనే తరచూ హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. బంగారం, వెండి ధరల మార్పుల్లో ప్రపంచ మార్కెట్ల పాత్ర కీలకమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయంగా బంగారం డిమాండ్ పెరగడం, భౌగోళిక ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు వంటి అంశాలు ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ప్రధాన మార్కెట్లో ధరలు పెరిగినప్పుడు దేశీయ మార్కెట్ లో కూడా అదే ప్రభావం కనిపిస్తుంది. అలాగే ధరలు తగ్గితే దేశీయంగా కూడా ఉపశమనం లభించే అవకాశం ఉంటుంది. భారత్ అవసరాలకు గాను వినియోగించే బంగారంలో ఎక్కువ భాగం విదేశాల నుంచి దిగుమతి అవుతుండటంతో అంతర్జాతీయ ధరల మార్పులు నేరుగా దేశీయ మార్కెట్ పై ప్రభావం చూపుతున్నాయి. బంగారు కొనుగోలు సమయంలో ధరతో పాటు దాని స్వచ్ఛతను కూడా పరిశీలించడం అత్యంత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా బుగారం నాణ్యతను క్యారెట్ల ఆధారంగా అంచనా వేస్తారు. 24 క్యారెట్ల బంగారం దాదాపు 99.9 శాతం స్వచ్ఛత కలిగి ఉండి అత్యంత శుద్ధమైనదిగా పరిగణిస్తారు. అయితే ఇది చాలా మెత్తగా ఉండటంతో నగల తయారీలో ఎక్కువగా ఉపయోగించరు. బంగారు. నాణేలు, వార్డు, పెట్టుబడి ఉత్పత్తుల తయారీలో దీనికి ప్రాధాన్యత ఉంటుంది. మరోవైపు 22 క్యారెట్ల బంగారంలో వెండి, రాగి వంటి ఇతర లోహాలను స్వల్పంగా కలపడం వల్ల అది మరింత బలంగా మారుతుంది. అందుకే ఆధరణాల తయారీలో ప్రధానంగా 22 క్యారెట్ల బంగారాన్నే వినియోగిస్తారు. భారత మార్కెట్లో విక్రయించే

చాలా బంగారు ఆభరణాల పై కనిపించే 916 హాల్మార్క్ 22 క్యారెట్ల స్వచ్ఛతకు గుర్తుగా పరిగణించబడుతుంది. బంగారం ధరలు ప్రకటించినప్పుడు సాధారణంగా గ్రాము లేదా 10 గ్రాముల ప్రాథమిక ధర మాత్రమే వెల్లడవుతుంది, అయితే తుది బిల్లులో జీఎస్టితో పాటు మేకింగ్ ఛార్జీలు, హాల్మార్కింగ్ ఖర్చులు, ఇతర పన్నులు కూడా ఇత అవుతాయి, దీంతో వినియోగదారులు చెల్లించాల్సిన మొత్తం ప్రకటించిన ధర కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా వివిధ నగల దరాణాల్లో మేకింగ్ ఛార్జీలు, తరుగు రేట్లు భిన్నంగా ఉండవచ్చు. అందువల్ల కేవలం బంగారు గ్రాము ధరను మాత్రమే కాకుండా మొత్తం బిల్లులోని అన్ని అంశాలను పరిశీలించి కొనుగోలు నిర్ణయం తీసుకోవడు మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# నూతన కార్యదర్శికి హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ సన్మానం

- హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ ఫౌండర్ నీలా హేమ్లా నాయక్



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 4:** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గార కుంట తండా గ్రామపంచాయతీ కార్యాలయానికి ఇటీవల బదిలీలో భాగంగా మఠంపల్లి మండలం నుంచి గార కుంట తండా గ్రామానికి నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ధీరావత్ నాగరాజు నాయక్ కు హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ ఫౌండర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ సభ్యులు గ్రామ సామాజిక సేవాకర్త గుగులోతు నరేందర్ నాయక్ ఆధ్వర్యంలో నూతన కార్యదర్శికి ప్రత్యేకంగా సన్మానించి గ్రామంలో పలు సమస్యలు వివరించి వినతి పత్రం అందజేయడం జరిగింది గార కుశీట తండ గ్రామంలో పలు వీధులలో ఉన్న సమస్యలను మరియు మాజీ ఎంపిటిసి వెంకట్రామ్ నాయక్ ఇంటి ముందు నూతన బోరును ఏర్పాటు చేయాలని అదేవిధంగా నాలుగో వార్డులో నూతన బోరు ఏర్పాటు చేయాలని గ్రామ ఎంట్రెన్స్ లో ఉన్న రెండు స్తంభాలకు వీధిలైట్లు అన్ని స్తంభాలకు లైట్లుఏర్పాటు చేయాలని మురుగు కాలువలు శుభ్రం చేయాలని ప్రతిరోజు ఇంటింటికి చెత్త బండి తిరిగి ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాలని మరియు ఉపాధి హామీలో ప్రతి పేదవారికి పని కల్పించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల ఏపీఓ రాతికింది సురేష్ గ్రామ పెద్దలు పులియ నాయక్ వార్డు మెంబర్ సైదా నాయక్ యువకులు నాగు నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యామ్నాయ పంటలపై పునరాలోచించాలి : ఏపీఓ సురేష్

- సర్పంచ్ : బాణోతు అరుణ రమేష్ నాయక్



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 4:**రానున్న ఖరీఫ్ పంటకు రైతులు వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై పునరాలోచించాలని గరిడేపల్లి ఏపీఓ రాతికింది సురేష్ అన్నారు. గురువారం గారకుంటతండ గ్రామంలో 99 రోజుల ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక ముగింపు గ్రామ సభను సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ అధ్యక్షతాన నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ పంటలు పామయిల్, నిమ్మ, బత్తాయి, తదితర పంటలకు ఉపాధి హామీ పథకం కింద మొక్కలు అందజేసి వాటి సంరక్షణకు ప్రభుత్వం రాయితీ మంజూరు చేస్తుందన్నారు. అలాగే విద్యుత్ సమస్యలపై ఏఈ భూక్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైన స్థానిక లైన్ మెన్ దృష్టికి తీసుకోచ్చి పరిష్కారం చేసుకోవాలన్నారు. అలాగే వ్యవసాయ ఏ ఈ ఓ సంధ్య మాట్లాడుతూ.. వరి కొయ్యలను కాల్చకూడదని, కాలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పంచాయతీ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ నూతన ఫించన్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, 57 సంవత్సరాలు కలిగి ఉన్న వారు అర్హులని తెలిపారు. పింఛన్ కొరకు ఓటర్ ఐడీ ప్రామాణికంగా తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌతమి, గరిడేపల్లి మాజీ సర్పంచ్ సైదానాయక్, లైన్ మెన్ శ్రీనివాస్, వార్డు సభ్యులు సైదానాయక్, సక్కి, బూలీ, ఝూన్సీ, జయరాం, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నిట్టూరులో బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

- పోలీసుల అత్యుత్సాహంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వెల్లడి







**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 4:** పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలో లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం, పోలీసుల అత్యుత్సాహం కారణంగా సామాన్య ప్రజలు బాధితులుగా మారడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. నిన్న జరిగిన లాఠీచార్జ్ సంఘటనలో గాయపడిన బాధితులను గురువారం నిట్టూరు సర్పంచ్ భర్త ఆకుల శ్రీనివాస్ నివాసంలో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, గత పది రోజులుగా చెరువు మట్టి రవాణా చేస్తున్న టిప్పర్లు గ్రామంలో అతివేగంగా సంచరిస్తున్నాయని గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్నారు. నిన్న ఒక టిప్పర్ కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి దానిని విరగ్గొట్టిందని తెలిపారు. బాధ్యత గల పౌరుడిగా ఆకుల శ్రీనివాస్ స్పందించి లారీని ఆపి డ్రైవర్‌ను తీసుకువచ్చారని చెప్పారు .అయితే లారీల అతివేగంపై ఆగ్రహంతో కొందరు యువకులు మూడు లారీల అద్దాలు ధ్వంసం చేశారని, ఆ సమయంలో జరిగిన విషయాలు తెలుసుకునేందుకు గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారని పేర్కొన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన పోలీసులు ఎలాంటి విచారణ చేపట్టకుండా గుమికూడిన ప్రజలపై విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడం ఖండనీయమన్నారు. పోలీసుల దెబ్బలకు పలువురు గ్రామస్తులు గాయపడటం వారి అత్యుత్సాహానికి నిదర్శనమని విమర్శించారు.చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కానీ సంబంధం లేని సామాన్య ప్రజలపై లాఠీలు ఝుళిపించడం సమంజసం కాదని దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఈ ఘటనపై గ్రామస్తులతో కలిసి పెద్దపల్లి డీసీపీకి ఫిర్యాదు చేసి, అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తామని తెలిపారు.అదేవిధంగా నిట్టూరు గ్రామంలో అతివేగంగా వెళ్తున్న టిప్పర్ల కారణంగా ప్రజలు నిత్యం భయాందోళనలకు గురవుతున్నారని, వాటి వేగాన్ని నియంత్రించే చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు, గ్రామ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఉప్పు రాజ్‌కుమార్, సలేంద్ర రాములు, మాదారపు వేణుగోపాల్ రావు, సంపత్ రావు, హరీష్, పెంచల శ్రీధర్, నామ్సాని సరేష్ బాబు,సిరవేని లవన్ కుమార్, పల్లె మధు, జక్కుల శ్రీకాంత్ తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 4:**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మూడవ మహాసభలు పోరాటాల పురిటి గడ్డ గరిడేపల్లి మండల కేంద్రంలో జూన్10,11 తేదీలలో జరుగుతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి మహాసభల విజయవంతనికి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ కరపత ప్రచారం, ఫండ్ క్యాంపియన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 10న గరిడేపల్లి మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి హాజరవుతున్నారని తెలిపారు. జూన్ 11న ప్రతినిధుల సభ జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 600 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శివట్టపు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జంపాల స్వరాజ్యం, పోసన బోయిన హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షులు సోమపొంగు జానయ్య, జిల్లా నాయకులు దోసపాటి భిక్షం, ఆరే రామకృష్ణారెడ్డి, మండవ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం గట్ల కనిపర్తి గ్రామసభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**ప్రజావాణి శాయంపేట :**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం శాయంపేట మండలంలోని గట్ల కనిపర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమేనని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రహదారులు తదితర మౌలిక సదుపాయాలపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు సంక్షేమ పథకాలు సహా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయో లేదో గ్రామస్థులు పరిశీలించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచే సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# గొర్రెల కాపరి తో పాటు 136 గొర్రెలు మృతి చాలా బాధాకరం







**ప్రజావాణి దేవరకొండ ప్రతినిధి జూన్ 4:**గొర్ల కాపరి యల్లయ్య యాదవ్ మరియు 136 గొర్రెలు మృతి" చెందిన ఘటన తెలుసుకుని సంఘటన స్థలంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అఖిల భారత యాదవ మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో జరిగిన ఈ విషాదకర ఘటనలో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రానికి చెందిన గొర్ల కాపరి ఎల్లయ్యతో పాటు 136 గొర్రెలు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని బ్రతువు తెరువు కొరకు గొర్రెల మేత కొరకు వేరొక ప్రాంతానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన జరిగిందని గతంలో కూడా ఈ లాంటి సంఘటనలు జరిగి యాదవ కుటుంబాలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈబాధిత కుటుంబాలకు పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పెడరేషన్ చైర్మెన్ సరిత తిరుపతయ్య యాదవ్ గారిని కోరారు మృతుడు ఎల్లయ్య యాదవ్ మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా కార్యదర్శి గుణేమోని జంగయ్య యాదవ్.నెరడుగొమ్ము మండల యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం వెంకటయ్య యాదవ్,డిండి మండలమ్ యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు నక్క వెంకటేష్ యాదవ్.నెరడుగొమ్ము మండలం యాదవ సంఘం యూత్ ప్రెసిడెంట్ నీలం ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## బిరుసాయిపేట్ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.



**ప్రజావాణి ఖానాపూర్ నియోజకవర్గం కాన్స్టిక్షన్ రిపోర్టర్:**ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలోని బిరుసాయిపేట్ గ్రామంలో రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకర స్థితిలో ఉంది. ఆ ప్రాంతంలో ప్రజలు, చిన్నపిల్లలు, అలాగే ఆవులు, మేకలు వంటి పశువులు తరచూ సంచరిస్తుంటాయి. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎలాంటి రక్షణ కంచె లేకపోవడంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది.ప్రజల ప్రాణాలు, పశువుల భద్రత దృష్ట్యా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ బలమైన రక్షణ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రమాదాలు సంభవించే ముందు ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అందువల్ల సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- ఫీజు రియంబర్స్ మెంట్ నిధుల విడుదలలో జాప్యం తగదు
- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు



**ప్రజావాణి మిర్యాలగూడ జూన్ 4**ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు

గురువారం నాడు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో జె శ్రీనివాస్ శర్మ,కు వినతిపత్రం అందించిన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరి ఫీజులు వారే భరించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థినీ విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఏర్పడిందని, ఇల్లీకల్ సందర్భంగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు గత ప్రభుత్వం సకాలంలో చెల్లించకుండా అటు విద్యార్థులను ఇటు కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పాలు చేసిందని తన ప్రభుత్వం ఏర్పడితే విద్యార్థి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించమని వేదిక మీద ఉపన్యాసం చెప్పినవారు నేడు గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తున్నారు తప్ప విద్యార్థులను ఆదుకున్న పాపాన పోలేదని విద్యార్థులకు ఉచిత ఎలక్ట్రికల్ స్కూటీ ఇస్తామని ఆర్భావంగా ప్రకటించారే తప్ప ఆచరణలో చేసింది శూన్యమని భావి భారత పౌరుల పట్ల ఇలా వ్యవహరించడం ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం పట్ల ప్రజలు ఎన్ని ఆశలు పెట్టుకున్నారని కానీ వాస్తవానికి ఈ ప్రభుత్వ వల్ల ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ప్రజలు మరొకసారి మోసపోయారని ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారని ఇక ఎలాంటి జాప్యం చేయకుండా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఇప్పటికీ అనేక కాలేజీలు మూతపడ్డాయి అని, భవిష్యత్తులో మరిన్ని కాలేజీలో మూతపడే ప్రమాదం ఉన్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గతంలో కాలేజీ యాజమాన్యాలతో చర్చించిన సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని హైడ్రావంటి పథకానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వంభావి భారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు నిధులు సమకూర్చలేకపోతున్నారా అని ప్రశ్నించారు.

కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు గుండెబోయిన నాగేశ్వరరావు, దాసరాజు జయరాజు ,సత్య ప్రకాష్ నాయుడు, కొమ్మరాజు వెంకట్, కుంచం రాజకుమార్, పరికె భరత్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన.

- సర్పంచ్ గోపు సంతోష్ కుమార్.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతిని మండలం చిల్లపల్లి గ్రామంలో ఈరోజు ప్రత్యేక గ్రామసభ జరిగిందని ప్రజలందరికీ గ్రామ అభివృద్ధి గురించి అవగాహన కల్పించడం జరిగిందని గ్రామ సర్పంచ్ గోపు సంతోష్ కుమార్ తెలిపారు గ్రామసభలో పంచాయతీ అవార్డు ప్రైజ్ మనీ ద్వారా చేయబట్టబోయే అభివృద్ధి పనులు ప్రభుత్వ కార్యక్రమాలు ఎస్ ఐ ఆర్ ఓటరు జాబితా సవరణ వర్షాకాలం ముందస్తు చర్యలు విద్యుత్ సరఫరా తాగునీటి సరఫరా NSBS పథకం తదితర అంశాలపై అవగాహన కల్పించడం గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టబోయే సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు హరితహారం పరిశుభ్రత సౌందర్య కరణ ఇతర అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కంచు రాణి వార్డు సభ్యులు కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీటిపారుదల శాఖ ఏఈ గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏఈ గ్రేడ్ సాయి కృష్ణ మంథని ఎస్ఐ వైద్యాధికారి వ్యవసాయ శాఖ ఏఈ ఎంఆర్ఓ ఆఫీస్ నుండి సూర్యప్రకాష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీజ విద్యుత్ లైన్మెన్ అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## దళితబంధు సాధన సమితి సభ్యులకు న్యాయం ఎక్కడ జరిగింది

- దళిత బంధు రెండో విడత మంజూరు చెయ్యాలని మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం
- పోరాటంలో ముందున్న నాయకులకు మొండిచేయి
- దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్ హెచ్చరించారు
- దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో దళిత బంధు రెండో విడత మంజూరు కోసం మీడియా సమావేశం







**జమ్మికుంట జూన్04 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలో దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో దళిత బంధు రెండో విడత మంజూరు కోసం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ని కలిసి మరోసారి వినతి పత్రాన్ని అందించిన దళితబంధు సాధనసమితినాయకులు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ వెంటనే స్పందించి సంబంధిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఫోన్ ద్వారా మాట్లాడారు అలాగే జిల్లా కలెక్టర్ తో ఎస్సీ కార్పొరేషన్ ఈడి తో మాట్లాడారు ఒక వారం రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తాననిలబ్ధిదారులకు భరోసా కల్పించారు సాధన సమితి నాయకులు మాట్లాడుతూగత సంవత్సరం జనవరి 28 2025 నాడు ఇచ్చినటువంటి ఆర్డర్ కాపీలో ఏ రకమైన ఎంక్వయిరీ లేకుండానే ఉన్నటువంటి 7వేల పై చిలుకు లబ్ధిదారులకు నేరుగా తమ బ్యాంకు ఖాతాలో ఉన్న సొమ్మును విడుదల చేయడానికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ అయినాయిఅయినా కూడా ఎంక్వయిరీ చేసి పంపుతాం అని మూడు అంచల ఎంక్వయిరీ నిర్వహిస్తూ దళితులను అయోమయానికి గురిచేసి దళిత బంధు పథకాన్ని కష్టతరంగా చేస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏ ఆంక్షలు లేకుండా నేరుగా ఇవ్వాలని తీవ్రంగా ఆక్షేపించారుఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది ఒకటే ఎటువంటి ఎంక్వయిరీ లేకుంటే ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా లబ్ధిదారులకు ఒక నెల రోజుల్లో మిగిలినటువంటి ఐదు వేల కుటుంబాలకు గ్రౌండ్ ప్రక్రియ చేసి దళితుల మీద కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది అని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్ హెచ్చరించారుమే 25 2025 నుండి నవంబర్ 18 వరకు ఐదు నెలల వ్యవధిలో కేవలం 1060 మందికి మాత్రమే గ్రౌండింగ్ ప్రక్రియ జరిగింది ఇంకా మిగిలినటువంటి 5000 కుటుంబాలకు గ్రౌండింగ్ మొదలుపెట్టడానికి ఇంకా ఎన్ని రోజులు పట్టొచ్చు అని దళితబంధు సాధన సమితి నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందిఅలాగే దళిత బంధు కోసం రెండో విడత మంజూరు అయ్యే వరకు 22 నెలలు అలుపెరగకుండా పోరాటం చేసినటువంటి 20 నుంచి 25 మంది దళిత నాయకులు ఇవాళ దళితబంధు రెండో విడత మంజూరు కాక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని వాపోయారు, దొంగచాటుగా చాటుమాటు మార్గంగా చేసుకున్న వారికి ఏమో దళిత బంధు గ్రౌండింగ్ ప్రక్రియ సులభతరం అవుతుంది కానీ, అసలైన పోరాటం చేసిన నాయకుల పరిస్థితి ఆగామ్య గోచరంగా ఉందని సాధన సమితి సభ్యులు తమ బాధను వెలగక్కారుఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకొని సాధన సమితి నాయకుల యొక్క దరఖాస్తులను వెంటనే పరిశీలించి ఒక వారంలోగా పూర్తిగా వారికి న్యాయం చేసేలాగా చూడాలని కోరడమైనదిఅలాగే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ కిప్రత్యేకధన్యవాదాలుతెలిపారుఈ కార్యక్రమలో దళితబంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్ కోడెపాక రక్షిత్ అకినపల్లి జయ జీడి అరుణ పాత రాజేష్ రామంచ శ్రీకాంత్ వంశీ తదితరులు పాల్గొన్నారు

## సరియైన అనుమతులు లేకుండా ఇసుక మట్టి తరలింపు చేస్తే కఠిన చర్యలు



**కొమ్మురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా** కాగజ్ నగర్ మండలం గన్నరం అనుమతి లేకుండా మట్టి ఇసిక తరలింపు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు గురువారం కాగజ్నగర్ మండలం గన్నారం మాండవ, ఆరెగూడ మరియు అనుకొడ గ్రామాలలో గల చెరువులను సందర్శించి పరిశీలించారు.నజ్రుల్ నగర్ విలేజ్ నెం.12 గ్రామ పరిధిలో మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను తనిఖీ చేశారు. తనిఖీలో సంబంధిత వ్యక్తుల వద్ద ఎలాంటి అనుమతులు లేదా సంబంధిత పత్రాలు లేవని గుర్తించడంతో ఆ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎవరైనా అక్రమంగా మట్టి లేదా ఇసుకను తరలించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మట్టి లేదా ఇసుక రవాణా చేపట్టే ముందు సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులు పొందిన తరువాత మాత్రమే తరలించాలని అన్నారుఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ మధుకర్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఐపిఎస్ నాగిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


Bathula Laxma Reddy MLA




**ప్రజావాణి మిర్యాలగూడ జూన్ 4:**మిర్యాలగూడ ఆర్టీసీబస్టాండ్ పరిసరాలను సందర్శించి సమస్యలను వారికి వివరించారు అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు మరియు రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున క్రింది రూట్లలో ఉదయం మరియు సాయంత్రం బస్సు సర్వీసులు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు మాడుగులపల్లి మండలానికి సంబంధించి మిర్యాలగూడ నుంచి కుక్కడం తోపుచర్ల ,ఇసుకబావిగూడెం పుచ్చకాయల గూడెం, బొమ్మకల్ -- భీమనపల్లి , కల్వలపాలెం పాములపాడు , సూర్యాపేట రూట్‌లో ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించగలరని అనంతరం అలాగే వేములపల్లి మండలానికి సంబంధించి వేములపల్లి నుంచి అన్నపరెడ్డిగూడెం గోగువారి గూడెం రూట్‌లో ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని ప్రస్తుతం వేములపల్లి -- సల్కనూరు అడ్డరోడ్డు వరకు నడుస్తున్న బస్సును మంగాపురం వరకు పొడిగించాలని కోరారు అడవిదేవులపల్లి మండలానికి సంబంధించి ముదిమాణిక్యం గ్రామానికి ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించగలరు.ఈ ప్రాంతం గతంలో మరియు ప్రస్తుతం ప్రభుత్వ పలు పైలట్ ప్రాజెక్టులకు ఎంపికైనప్పటికీ సరైన రవాణా సౌకర్యం లేదని తెలియజేసారుమిర్యాలగూడ మండలానికి సంబంధించి మిర్యాలగూడ యాదగిరిపల్లి -- కాల్వపల్లి ఉట్లపల్లి -- తక్కెళ్లపాడు తడకమళ్ళ --కామేపల్లి వరకు మరియు మిర్యాలగూడ -- రుద్రారం -- లక్ష్మీపురం -- ఎర్రకాలువ -- కేశవపురం -- రామోజీ తండా వరకు మరియు మిర్యాలగూడ అవంతిపురం -- ఆలగడప రాయలపాలెం -- ముల్కలకాల్వ జాల్బాయి తండా వరకు మరియు మిర్యాలగూడ -- జప్తి వీరప్పగూడెం -- జటావత్ తండా అల్వాల్‌పాడు -- బొర్రాయపాలెం అన్నారం వరకు ఉదయం సాయంత్రం బస్సు సర్వీసులు ఏర్పాటు చేయగలరు అలాగే దామచర్ల మండలం దామచర్ల కేంద్రంగా దామచర్ల -- బొత్తలపాలెం ,కల్లేపల్లి గాంధీనగర్ -- తిమ్మాపురం -- తూర్పు తండా -- బడాయిగడ్డ రాగడప వరకు మరియు దామచర్ల -- గణేష్‌పాడు వరకు మరియు దామచర్ల -- నునావత్ తండా సాతండా -- తిట్టకుండా మంగళదుబ్బ తండా వరకు ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా వేలాది మంది గ్రామీణ ప్రజలకు, విద్యార్థులకు మరియు ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుంది. కావున ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకొని పై రూట్లలో ఉదయం, సాయంత్రం బస్సు సర్వీసులు ప్రారంభించవలసిందిగా కోరుతూ వినతి పత్రంఅందజేయడం జరిగింది అలాగే మిర్యాలగూడ బస్టాండ్ ని డిజిటల్ బస్టాండ్ గా ఆధునికరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎండీ , పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య,ఆర్టీసీ మిర్యాలగూడ డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు ఆకస్మిక మరణం పట్ల మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం.

- మానవ హక్కుల నివేదిక నాయకులు సుబ్బారావు



**ప్రజావాణి మిర్యాలగూడ జూన్ 4**మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఉపాధ్యక్షులు మానవ హక్కుల నివేదిక వ్యవస్థాపకు సభ్యులు రిటైర్డ్ ప్రభుత్వం లెక్చరర్ సుబ్బారావుపార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం సుబ్బారావుచేసిన సేవలు చిరస్మరణీయ మని కొనియాడారు. సమాజంలో బలహీన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. సుబ్బారావుమరణం మానవ హక్కుల ఉద్యమానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎండి.మగ్దూం పాషా, ఎండి.ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి.మాజీద్,పద్మశెట్టి కోటేశ్వర రావు, గుడిసె దుర్గా ప్రసాద్, గంగుల బిక్షం యాదవ్, దైద సత్యం, నల్లగంతుల నాగభూషణం, అరుణ్ కుమార్, వేనేపల్లి పాండురంగా రావు, నేరెళ్ళ శివ, కడియం సైదులు, ఖాదర్‌లి తదితరులు ఉన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంగారెడ్డి జిల్లా డీఈఓ శ్రీమతి రోహిణి

- మర్యాదపూర్వకంగా కలిసిన అఖిల్ బత్తుల విక్రమ్



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 04సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారిగా (డీఈఓ) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి రోహిణి అఖిల్ బత్తుల విక్రం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో విద్యా ప్రమాణాల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సానుకూలంగా చర్చించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్యాశాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, జిల్లా విద్యా రంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.డీఈఓ రోహిణి జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు.ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా జిల్లా విద్యా రంగ పురోగతికి సంబంధించిన పలు అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.

## భక్తుల సౌకర్యార్థం బోయకొండలో విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమం



**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 4**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం దిగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ పరిసర ప్రాంతాల్లో గురువారం విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీఓ గఫూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు బోయకొండ పరిసరాలను శుభ్రంగా ఉంచే లక్ష్యంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు.బోయకొండ ఆలయానికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలు, వ్యర్థ పదార్థాలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారులు, భక్తులు అధికంగా సంచరించే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించి చెత్తను సేకరించి నిర్దేశిత ప్రాంతాలకు తరలించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమలు, ఈగలు, ఇతర క్రిమికీటకాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ గఫూర్ మాట్లాడుతూ బోయకొండకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని శుభ్రత పనులను చేపట్టారు. బోయకొండకు విచ్చేసే భక్తులు, స్థానిక ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని అధికారులు కోరారు.

# మున్సిపాలిటీవార్డు సభలలో పాల్గొన్న

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి





**జమ్మికుంట జూన్ 4 ( ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్థానిక పత్తిదారుల సంఘంలో 23,24,12,26 వార్డులకు గాను నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ మన ఇల్లు ఎలాగైతే శుభ్రంగా అలాగే మన ఇంట్లో వెలువడినటువంటి చెత్త చెదారం తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి సంబంధిత చెత్త బండికి ఇవ్వాలని ప్రాణన వర్షాకాలం దృశ్య కవర్లు కానీ ప్లాస్టిక్ బాటిల్స్ గాని డ్రైన్ లో వేయవద్దని అలాగే మన పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పలువురికి ఆదర్శంగా నిలవాలని అమ్మ మనకు జన్మనిస్తే మొక్కలు పునర్జన్మణిస్తాయని తెలుపుతూ పలు అంశాలపై చర్చించడం జరిగింది ముఖ్యంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు,2026 జల్ సంచయ్-జల్ భగీధారి కింద రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణండ్రైన్ల పూడికతీత శుభ్రపరచడం,రుతుపవనాల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళిక, త్రాగునీటి సరఫరా మరియు నిర్వహణ, నీటి నిల్వ నివారణ, మరియు పారిశుధ్యం, రోడ్ల నిర్వహణవీధి దీపాలు మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలు ఫిర్యాదుల పరిష్కారం వంటి వాటిపై చర్చిస్తూ ఇట్టి కార్యక్రమంకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడీలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాలు పిల్లలకు ఆరోగ్యాన్ని అందించే పౌష్టికాహారం పిల్లల ఎదుగుదల సంబంధించిన విషయాలు తల్లికి సంబంధించిన విషయాలు వివరించారు ఎన్ పి డి సి ఎల్ఏఈ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండడానికి సంబంధిత వార్డుకు లైన్మెన్ జేఎల్ఎం ఉన్నారని తెలిపారు ఆరోగ్య శాఖ వారి మాట్లాడుతూ ఎండ కాలేజ్ రష్యా వడదెబ్బతో ఎవరైనా మరణించినట్లయితే సంబంధిత ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం చేయించాలని అలాగే రోజువారీగా ఎండ సమయంలో బయటికి వెళ్లిన విధిగా నీరు త్రాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కౌన్సిలర్స్ మొలుగు ప్రణీత చుంచు రమాదేవి దిడ్డి కోమల దిడి రాము గడ్డం దీక్షిత్ వినయ్ సి ఎల్ ఆర్ పి ఆర్ పి లు సిపిడిఎల్ ఏఈఐసి డి ఎస్.సూపర్వైజర్, అంగన్వాడి టీచర్స్ ఏ ఎన్ ఎం ఆశా వర్కర్స్ ఎమ్మెల్యే జేఎల్ఎంవార్డుల పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాల కాల్చివేతపై నిషేధం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**ప్రజావాణి శాయంపేట :**పంట అవశేషాలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, నేల సారవంతత తగ్గిపోవడం, ప్రజారోగ్యం ప్రమాదంలో పడటం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పంట వ్యర్థాల కాల్చివేతను తక్షణమే నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఉత్తర్వులు జారీ చేశారు.వ్యవసాయ పంటల కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే అవశేషాలను తగులబెట్టడం వల్ల హానికర వాయువులు విడుదలై వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, దీని ప్రభావం ప్రజల ఆరోగ్యం, రహదారి భద్రత, పర్యావరణంపై తీవ్రంగా పడుతుందని కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా భూమిలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూసారం క్షీణించే ప్రమాదం ఉందన్నారు.ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా శాంతిభద్రతల దృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)-2023 సెక్షన్ 163 కింద కల్పించిన అధికారాలను వినియోగిస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలు, వ్యవసాయ భూములు, పొలాల్లో పంట అవశేషాల కాల్చివేతను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిషేధిస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)-2023 సెక్షన్ 223 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉల్లంఘనల కారణంగా ప్రజలకు ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు లేదా మానవ ప్రాణాలకు ప్రమాదం కలిగితే జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పంట కోతల సమయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఉత్తర్వులను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.పంట అవశేషాలను కాల్చడం అంటే భూమాతను,పర్యావరణాన్ని, మన భవిష్యత్తును కాల్చినట్టే. రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి. ప్రతి గ్రామం కాలుష్య రహితంగా, ప్రతి పొలం సారవంతంగా ఉండేలా అందరూ సహకరించాలి" అని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు.

# ఒక్కసారిగా మారిన వాతావరణానికి కురుస్తున్న వాన చినుకులకు పులకరించి పోయింది

- ఎండలతో పగిలిన భూమి వాలిపోయిన చెట్లు ఒక్కసారిగాకురిసిన వర్షానికి తడిసి ముద్దయ్యాయి
- తొలకరి వర్షానికి పులకరించిన పుడమితల్లి మట్టి వాసనను స్వాధిస్తున్న జనం
- కదులుతున్న మేఘాలను చూసి మురిసి పోతున్న రైతన్నలు





**జమ్మికుంట జూన్ 4 (ప్రజావాణి)** గత మూడు నెలలుగా మాడు పగిలేవానకు తల్లడిల్లిన పుడమి తల్లి గురువారం ఒక్కసారిగా మారిన వాతావరణానికి కురుస్తున్న వాన చినుకులకు పులకరించి పోయింది ఎండలతో పగిలిన భూమి వాలిపోయిన చెట్లు ఒక్కసారి గాకురిసిన వర్షానికి తడిసి ముద్దయ్యాయిప్రతి రోజూ ఆకాశం వైపు చూస్తూఈసారైనా తొలకరి పడుతుందాని గుసగుసలాడే రైతులకు కురిసిన వర్షం రాబోయే కాలానికి నమ్మకాన్ని కలిగించాయిఈ రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పడమటి దిక్కున నల్లనిమేఘాలు మెల్లగా కదిలాయి.గాలి చల్లబడింది. గాలికి చెట్ల ఆకులు సరసరా అన్నాయి. కాకులు గుంపులు గుంపులుగా ఎగురుతూ వర్షం వస్తుంది వర్షం వస్తుంది అన్నట్టు అరిచాయి అప్పుడే ఉరుములతో కూడిన మొదటి చినుకు పడింది. ఎండిన మట్టి మీద పడిన ఆ చినుకు ఒక్క క్షణం ఆగి భూమిలోకి ఇంకిపోయింది. మట్టి వాసన వచ్చింది. ఈ వాసనకు ఒక్కసారిగా రైతులంతా పులకించిపోయారు. ఆ తర్వాత ఉరుము లు మెరుపులతో దాదాపు గంట పాటు జోరుగా వర్షం కురిసింది. తొలకరి వర్షం అంటే కేవలం నీళ్లు కాదు అది ఆశ నమ్మకం అంటూ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారువరద వచ్చే వాన కాకున్నా ప్రస్తుతం కురుస్తున్న జోరు వానకు వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది చల్లదనాన్ని ఇస్తుంది మురిసిపోయిన రైతన్నలు

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు విలాస్ దుబే, అమృత గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణ, పంపిణీ, ఓటర్ల నుంచి స్వీకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయడం, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలు,తదితర అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన వాటిని, సూపర్వైజర్లు మ్యాపింగ్‌ను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు. 2002 ఎస్ఐఆర్ ఓటర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా మ్యాప్ చేసి క్రాస్ వెరిఫికేషన్ నిర్వహించాలని తెలిపారు.ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, రాజకీయ పార్టీలకు అనుబంధం లేని వాలంటీర్లను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించాలని ఆదేశించారు. మ్యాపింగ్ పూర్తైన అనంతరం మిగిలిన ఓటర్లందరి నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించా లని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదయ్యే ఎపిక్ నంబర్‌తో పాటు ఇతర వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్ల ద్వారా బీఎల్‌వోలకు పూర్తి స్థాయి శిక్షణ అందేలా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫారాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తో వ్యక్తి మృతి



**దమ్మపేట, ప్రజావాణి న్యూస్ జూన్ 04:**అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం జమేదర బంజర గ్రామ నివాసి సున్నం భద్రయ్య(52) వ్యవసాయ కూలి రెండు రోజుల నుండి నీరసం, తీవ్ర విరేచనాలతో బాధపడుతూ గురువారం ఉదయం తెల్లవారు జామున వడదెబ్బతో మరణించడంతో కుటుంబ సభ్యులలో, గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. వారికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి.




**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 4.**గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని కమాన్ పూర్ మండలం గుండారం సర్పంచ్ అన్నారు.గురువారం గుండారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభను సర్పంచ్ జంగిలి పోచాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ,జల సంరక్షణ మన సంరక్షణ, మొక్కల పెంపకం వాటి సంరక్షణ,ఓటర్ల జాబితా భద్రత,సమగ్ర నిర్వహణ, వరదల నివారణ చర్యలు మరియు భద్రత అంశాలపై విస్తృతంగా చర్చించారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సర్పంచ్ జంగిలి పోచాలు పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాదినేని ప్రియాంక,ఎస్సై కొట్టే ప్రసాద్,వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి,తహసిల్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సతీష్,గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్,బొడ్డు రవి, గాదెలత,పిడుగు కవిత, పిడుగు ఎల్ఐసి సది, గరిగంటి పద్మ,రాచకొండ రజిత,తో పాటు గ్రామస్తులు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలు వద్దు... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు.....

- ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి...ఉచిత బోధన పొందండి.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 4.**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ఉచిత బోధన,ఇతరత్రా పథకాలు పొందాలని జూలపల్లి సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా లభిస్తుందని అలాగే మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫారాలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేముల సత్యనారాయణ,ఇరుగురాల రమేష్,యూద్ధమారి పద్మ, సోప్పరి సంతోష్ కుమార్, బొల్లంపల్లి సంతోష్ కుమార్, వివోఏలు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గ్రామంలో ర్యాలీ తీయడం జరిగింది.

# చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలి.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 4.**చిన్నారులను అంగన్వాడి పాఠశాలల్లో చేర్పించాలని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు.కమాన్‌పూర్‌లో ఘనంగా అంగన్వాడి బడిబాట కార్యక్రమం గురువారం నిర్వహించారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని మోడల్ అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ హాజరై పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.అనంతరం చిన్నారులకు పోషకాహారంగా బాలామృతం,గుడ్లు పంపిణీ చేయగా,గర్భిణీలు బాలింతలకు పాలు అందజేశారు.పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలతో పాటు తల్లుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ....చిన్నారుల విద్యాభివృద్ధి, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మిట్ట సందీప్, పచ్చునూరి రాజ్‌కుమార్, మెరుగు కుమార్,గోడిశెల లింగస్వామి, అంగన్వాడి ఉపాధ్యాయులు కుక్క కుమారి,మేకల సరోజన, మల్యాల భాగ్య సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గల్ఫ్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజావాణి** జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గల్ఫ్ కార్మికుడు తడకపెల్లి చందు కుటుంబానికి ఆర్థిక సహాయం 5000/- అందించిన ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ కమిటి సభ్యులు ఈ సందర్భంగా ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకొని చనిపోయిన గల్ఫ్ కార్మికునికి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని గల్ఫ్ అసోసియేషన్ వేదికగా డిమాండ్ చేశారు గల్ఫ్ కార్మికులకు ఎటువంటి కష్టం వచ్చినా వారి కుటుంబాలను ఆదుకుంటున్న ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ ను గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు అభినందించారు ఈ యొక్క కార్యక్రమంలో గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు చిట్యాల రాజు కట్కూరి రమేష్ చిట్యాల భీమ లింగం చిట్యాల శేఖర్ ఆశాది రాజారావు కల్లెడ తిరుపతి సంతపురి సాయి తడకపల్లి గంగన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# యూరియా యాప్ రద్దు చేయాలి

**● సిపిఎం రాష్ట్ర సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



**ప్రజావాణి మిర్యాలగూడ జూన్ 4:**యూరియా పై విధించిన యాప్ ను రద్దు చేయాలని జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి యూరియా పై విధించిన యాప్ను రద్దుచేసి రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేటట్లు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యూరియా యాప్ పై గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ఆచరణలో పనిచేయకపోవడం హాస్యాస్పదమని,ఆ విధానం రైతులను ముంచడానికి ఉపయోగపడుతుందని వారన్నారు. యూరియాను పాత పద్ధతినే అమలు చేయాలని కోరారు. ఎరువుల ధరలను 1700 నుండి 2100 వరకు పెంచడం రైతును నష్ట నష్టపరచటమే అన్నారు. డి ఏ పి అందుబాటులో లేదని దీనికి తోడు కాంప్లెక్స్ ఎ రువులను ధరను మూడు నుండి నాలుగు వందల వరకు పెంచారని దీనివల్ల రైతుకు వ్యవసాయం చేయడం భారంగా మారిందని తెలిపారు. ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశు ద్ధి లేదని విమర్శించారు. వానాకాలం వ్యవసాయ సీజన్ సమీపిస్తున్న వానలు వచ్చే పరిస్థితులు కల్పించడం లేదని ఎండలు విపరీతంగా ఉన్నాయని దీని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలని కోరారు. ఏ ప్రాంతంలో ఏ విధమైన పంటలు వేయాలో రైతులతో సమావేశాలు జరిపిఅవగాహన కల్పించాలని అందుకు మంత్రులు ఎమ్మెల్యేలు ఆయా ప్రాంతాలను సందర్శించి ఆ మేర కు రైతులకుసలహా ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రభుత్వం సరైన వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని వారన్నారు. జీలుగు పెసర పచ్చ రొట్టె విత్తనాలు అందుబాటులో లేవని వాటిని అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుబంధు రుణమాఫీ పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కొత్త కొత్త స్కీములకు వందల కోట్లు బడ్జెట్లో కేటాయించిన రైతులను విస్మరించడం విచారకరమన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర సభ్యులు డబ్బికారు మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ ,రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, పట్టణ కార్యదర్శి గౌతమ్ రెడ్డి ,పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




**రాయికల్: జూన్04 (ప్రజావాణి) :**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల సెక్టార్లోని ఇటిక్యాల, బోర్నపెల్లి,నాయకపుగూడెం, తాట్లవాయి, చెర్లకొండాపూర్, ధావన్ పల్లి అంగన్వాడీ కేంద్రాల్లో సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అనూహ్య ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొని తమ అంగన్వాడీ కేంద్రాలను శుభ్రం చేశారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన “ఏక్ పేడ్ మా కే నామ్” కార్యక్రమంలో భాగంగా తల్లి మరియు భూమాత పట్ల ప్రేమను తెలియజేస్తూ, ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు మొక్కలను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ



**రాయికల్: జూన్ 04 ప్రజావాణి:**తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా పండుగలో భాగంగా గురువారం రాయికల్ పట్టణంలోని అంగడి బజార్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జగిత్యాల నియోజక`వర్గ ఇంచార్జ్ పునుగోటి పవన్ రావు ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి,పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి స్టేట్ అబ్జర్వర్ మాధవి మరిపెల్లి, జిల్లా ఇంచార్జ్ చెర్లపల్లి అమర్దీప్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పునుగోటి పవన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు నీలగిరి రాజేందర్,నందూ నాయక్, మహమ్మద్ ఇంతియాజ్, కొల్లూరి వేణు పటేల్, పురుషోత్తం రావు, శ్రీకర్, వొద్దినేని వెంకటేష్, రిజ్వాన్, సుజాత, యుగేందర్, రమేష్, రవీందర్ నాయక్, రవి, మ్యాకల మారుతి,వంశీ, నరేందర్, సోమయ్య, రవి ప్రసాద్, ప్రదీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతమైన యూరాలజీ శస్త్రచికిత్సలు

**● సూపర్ డెంట్ డా శ్రీధర్**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 04**పెద్దపల్లి జిల్లా కల్వచర్ల గ్రామానికి చెందిన 21 ఏళ్ల యువకుడు తీవ్రమైన కడుపునొప్పితో ఈరోజు జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిని ఆశ్రయించాడు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో అతనికి మూత్రనాళంలో రాళ్లు (యూరెట్రిక్ స్టోన్స్) ఉన్నట్లు నిర్ధారణ అయింది. అనంతరం నిపుణులైన వైద్యుల బృందం అతనికి విజయవంతంగా డీజే స్టెంట్ (డీజే స్టెంట్ ) అమర్చింది.అలాగే, కొలనూరు గ్రామానికి చెందిన 28 ఏళ్ల మహిళకు రెండు నెలల క్రితం మూత్రనాళ సమస్య కారణంగా జిల్లా ఆసుపత్రిలో డీజే స్టెంట్ అమర్చగా, ఈరోజు ఆమెకు ఆ స్టెంట్ను విజయవంతంగా తొలగించారు.ఈ రెండు శస్త్రచికిత్సల్లో యూరాలజిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ రాము, అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు. విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించిన వైద్య బృందాన్ని, ఆపరేషన్ థియేటర్ (ఓటీ) సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2డీ ఎకో సేవలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ చికిత్సలు తదితర ప్రత్యేక వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సేవలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా సూపరింటెండెంట్ను సంప్రదించవచ్చని తెలిపారు.అదేవిధంగా, రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో పారిశుధ్యం, వాష్రూమ్ల శుభ్రత లేదా ఇతర సేవలకు సంబంధించి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, లేదా ఏదైనా సమస్య ఎదురైనా వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా సూపరింటెండెంట్కు తెలియజేయాలని కోరారు. ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్లో కూడా నమోదు చేయవచ్చని, అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే అన్ని వైద్య సేవలు పూర్తిగా ఉచితమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ లంచం ఇవ్వవద్దని డాక్టర్ కె. శ్రీధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు వహించాలి..తూటి పావని రమేష్



**చెన్నారావుపేట జూన్ 04 ప్రజావాణి:**రాబోయే వర్షాకాల పంట సాగులో రైతులు నాణ్యమైన, ప్రభుత్వం గుర్తింపు పొందిన విత్తనాలనే కొనుగోలు చేయాలని జిల్లా ఆత్మ డైరెక్టర్, కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్ సూచించారు. డీలర్లు రైతులకు నకిలీవి అమ్మకుండా, అధిక ధరలకు విక్రయించకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను మాత్రమే అందించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాలు, మందుల బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని ఈ సందర్భంగా పావని రమేష్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

# పాలక వర్గము పదవీ విరమణ తర్వాత.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ లో కొత్త అభివృద్ధి జరుగుతుంది..

- ముత్యాలమ్మ కోనేరు నెహ్రూ పార్క్ అబివృద్ధి కోసము నిధులు మంజూరు తో పాటు పనులు జరుగుతున్నాయి
- ప్రధాన మురికి డ్రైనేజ్ కాల్వల పనులు యుద్ధ ప్రాదికంగా సాగుతున్నాయి
- నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలను అరికట్టే చర్యలు జరుగుతున్నాయి.
- కమీషనర్ శ్రీనివాస్ అభివృద్ధి మార్క్ పలాసలో కనిపిస్తుంది.












**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ లో ప్రజా ప్రజాప్రతి నిధుల పదవీ కాలం ముగిసింది. దీంతో కొత్త కమీషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రస్తుతం అభివృద్ధి పనులు రాజకీయాలకు అతీతంగా జరుగు తున్నాయనీ ఇక్కడ చర్చ జరుగుతుంది. పాలక మండలి అధికారము లో ఉన్న సమయంలో ఇక్కడ అబివృద్ధి అంతగా జరగ లేదని ఇక్కడ చర్చ జరుగుతుంది. కొత్తగా వచ్చిన కమీషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యములో జంట పట్టణాల్లో నీ అబివృద్ధి తో పాటి ముత్యాలమ్మ కోనేరు నెహ్రూ పార్క్ అబివృద్ధి జరుగుతుంది . పార్క్ చుట్టూ విద్యుత్ వెలుతురు అలాగే ప్రహరీ గోడలు కూడా ఏర్పాటు చేశారు.వ్యాయామం కోసము జీన్స్ కోసం పరికరాలను ఏర్పాటు చేశారు.

ముత్యాలమ్మ కోనేరు నెహ్రూ పార్క్ సమస్యలపై కమీషనర్ గురువారం పరిశీలన చేశారు పార్క్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం కమీషనర్ శ్రీనివాస్ తో వాకర్స క్లబ్ సభ్యులు ఇక్కడ సమస్యలను ఆయనకు తెలియ జేశారు. పార్క్ లోకి గేదెల,మేకలు, కుక్కలు పార్కు లోకి వచ్చి అక్కడ ఉన్న మొక్కలను ధ్వంసము చేస్తున్నాయని కమీషన్ ర్ కు పిర్యాదు చేశారు. తగిన పరిష్కారము కోసము ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు..

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన



**రాయికల్: జూన్ 04 (ప్రజావాణి):**ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా గురువారం రాయికల్ అటవీశాఖ కార్యాలయంలో పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాయికల్ అటవీ క్షేత్ర అధికారి తరి భూమేష్ ఆధ్వర్యం లో స్థానిక విద్యార్థులతో “పర్యావరణ కాలుష్యం – నీరు,వాయువు కాలుష్యం, వాటి పరిణామాలు మరియు నియంత్రణ” అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులుగా డిక్షనరీలు,ఎగ్జామ్ ప్యాడ్లు, కాంపాస్ బాక్సులు అందజేశారు.పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ అధికారి విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ, ఎఫ్.ఎస్.ఓ రత్నమ్మ, శ్రీనివాస్, బీట్ ఆఫీసర్లు రమణారెడ్డి,రత్నాకర్, సంధ్య,కవిత,విజయ, ఇలియాజ్, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండలో విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమం





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 4**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు గురువారం విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆదేశాల మేరకు టెంపుల్ ఇన్స్పెక్టర్ వీరప్ప ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేకంగా శుభ్రత పనులు చేపట్టారు.ప్రతిరోజూ వందలాది మంది భక్తులు, యాత్రికులు బోయకొండ గంగమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తుండటంతో ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణం, పొంగల్ రూముల పరిసర ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ప్రధాన రహదారులు, భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు.అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలు, ఆహార పదార్థాల అవశేషాలు, ఇతర చెత్తను సేకరించి తొలగించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. భక్తులు ఆలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా టెంపుల్ ఇన్స్పెక్టర్ వీరప్ప మాట్లాడుతూ బోయకొండకు వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్బిన్లలో వేయాలని, ఆలయ పరిశుభ్రత పరిరక్షణలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని శుభ్రత పనులను నిర్వహించారు.

# సర్కార్ బడుల్లో చేరితే పిల్లల భవిష్యత్ బంగారుమయం: హెచ్ఎంలు

**సిద్దిపేట జిల్లా నంగునూరు, ప్రజావాణి జూన్ 4:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ విస్తృత అవకాశాలు లభిస్తాయని జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ తెలిపారు. నంగునూరు మండలం మగ్ధుంపూర్ గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాలిటెక్నిక్, ఐఐఐటీ, బీటెక్, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ వంటి ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రత్యేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రాధాన్యత లభిస్తోందన్నారు.




ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఉచిత టిఫిన్, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్ తదితర సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్కు బలమైన పునాది వేయాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ శామంతుల లాస్య నర్సింలు, వార్డు సభ్యులు హరికిషన్, స్వామి, జెల్ల సుమలత–పోశాద్రి యాదవ్, గ్రామ నాయకులు వాసర యాదమల్లు, బట్ట బాల్రత్నం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. బడి బాట కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్పొరేట్ స్థాయి విద్య

● అల్లీపూర్ పాఠశాల ఉపాధ్యాయుల 'బడి-బాట' ప్రచారం





**రాయికల్:జూన్ 04 (ప్రజావాణి)**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడి-బాట' కార్యక్రమం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం ఉత్సాహంగా నిర్వహించారు.పాఠశాల ఉపాధ్యాయుల బృందం సింగరావుపేట, శ్రీరాంనగర్ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామ కూడలిలో పాఠశాల ప్రచార ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా బోధన అందుతుందని వివరించారు.ఉచితంగా లభించే సదుపాయాలను, నాణ్యమైన విద్యను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్,వసంతరావు, జీవన్ రెడ్డి,కృష్ణప్రసాద్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాసరపు కాంతమ్మదశ దినకర్మ కార్యక్రమంకు హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట జూన్ 4 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలోని 28వ వార్డులో దాసరపు వాసు అమ్మ దాసరపు కాంతమ్మ ఇటీవల మృతి చెందగా వారి దశదినకర్మ కార్యక్రమంకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో దిడ్డి రాముగడ్డం దీక్షిత్,నదీం తదితరులు పాల్గొన్నారుద

## పర్యావరణాన్ని పరిరక్షించాలి



మానవాళికి రక్షణ కవచాలైన వృక్షాలను  
విచక్షణారాహిత్యంగా నరికివేస్తున్నాం ..,  
భూమిని వేడెక్కించి ఊపిరాడక చస్తున్నాం !,  
పర్యావరణ సంరక్షణ మరచి,  
విచ్చలవిడిగా ప్లాస్టిక్ రసాయనాల్ని వాడుతూ,  
ప్రకృతి ఆకృతిని ప్రశ్నార్థకం చేస్తున్నాం !!  
భూ,వాయు, జలాల్లో కాలుష్యం పెంచే కారకులమై జీవజాతుల మనుగడకు ముప్పుగా మారాం.!!  
పలుఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నాం !!  
మనకోసం,మన భావితరాల మనుగడ కోసం  
మారుదాం , మనమంతా ,మన ప్రవర్తనలో పరివర్తన చూపుదాం !!  
కాలుష్య అంతానికి పంతంబూని, పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా భావించి, నేల తల్లిని పచ్చటి మొక్కలతో నింపుదాం ,ప్రకృతి రమణీయతను కాపాడి భావితరాల భవిష్యత్తుకు బాసటగా నిలుద్దాం. చెరుకు మహేశ్వర శర్మ రాయికల్ ,జగిత్యాల

## కిషోరి బాలికలకు ఉచిత వైద్య శిబిరము.

● రీడ్స్ సంస్థ డైరెక్టర్ థియో స్టీఫెన్.



**ఐరాల మే 4 ప్రజావాణి :** ఐరాల మండలంలోని రీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో స్టీఫెన్ పబ్లిక్ స్కూల్ ఐరాల నందు కిషోరి బాలికలకు, ఉచిత వైద్య శిబిరము నిర్వహించబడునని రీడ్స్ సంస్థ డైరెక్టర్ థియో స్టీఫెన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ మెడికల్ కాలేజీ సి.ఎం.సి చిత్తూరు వారి సహకారంతో, ఐరాల లోని స్టీఫెన్ పబ్లిక్ స్కూల్ క్యాంపస్ నందు శు క్రవారం ఉదయం 9 గంటల నుండి 1గంట వరకు సిఎంసి ప్రముఖ వైద్య నిపుణులచే కిషోరి బాలికలకు వయసు 10 నుండి 18 సంవత్సరాలలోపు ఉన్న బాలికలకు, ఉచిత వైద్య శిబిరము నిర్వహించబడునని తెలిపారు. అనంతరం కిషోరి బాలికలలో పెరుగుదల, వయసులలో వచ్చే శారీరక మానసిక మార్పుల పైన అవగాహన కల్పించడం, అలాగే రక్తహీనత నివారణ, పౌష్టికాహారం, బాలికల ఎత్తు బరువు, జనరల్ హెల్త్ చెకప్ తో పాటు పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం తీసుకోవడంపై కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కలుగజేయడం, వైద్య పరీక్షల అనంతరం అవసరమైన కిషోరి బాలికలకు ఉచితంగా మందులు అందజేసి, వైద్యం అవసరమైన వారికి సిఎంసి హాస్పిటల్ చిత్తూరు కి రెఫర్ చేయబడునని ఈ అవకాశాన్ని మండలంలోని కిషోరి బాలికలు ఉపయోగించుకోవాలని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## నగరంపల్లి గ్రామ దేవత సంబరాలు ఘనంగా జరిగాయి



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియుయాజక వర్గము వజ్రపు కొత్తూరు మండలం లోని నగరంపల్లి గ్రామ దేవత మహోత్సవ సందర్భంగా 20 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ సంబరాలు సుధూర ప్రాంతాల నుంచి వివిధ దేశాల నుంచి నగరంపల్లి కి సంబంధించిన వ్యక్తులు చుట్టూ పక్కల గ్రామానికి సంబంధించిన ప్రజలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సంబరాల్లో అగ్నిగుండంలో దాసుళ్ళు నడవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనిని వీక్షించడానికి పెద్ద ఎత్తున ప్రజలు చుట్టుపక్క గ్రామస్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అనేవి గ్రామస్తులు మరియు యువజన సంఘం సభ్యులు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గ్రామ దేవతలకి మొక్కులు చెల్లించి గ్రామదేవతల ఆశీర్వాదాలు పొందారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు యువత చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● ఎ. రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి.





**నంగునూరు, జూన్ 4:**ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా పంచాయతీ అధికారి ఎ.రవీందర్ చెప్పారు. నంగునూరు ఎంపీడీవో మహబూబ్ అలీ అన్నారు. గురువారం నంగునూరు మండలం అప్పలాయ చెరువు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ సత్యం అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పరిసరాల పరిశు భ్రత, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు.ఇందుకోసం అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో మహబూబ్ అలీ మాట్లాడుతూ రసాయన ఎరువులను మోతాదుకు మించి వాడ వద్దని సూచించారు. సాధ్యమైనంత మేరకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. నిబంధనల మేరకు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఓటరు తనిఖీ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం తడి, పొడి, ప్రమాదకరమైన, హానికరమైన చెత్తను వేరు చేసి చెత్త బండికి అందించాలని చెప్పారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లలందరిని చేర్పించాలని కోరారు. ప్రభు పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి చేయూత ఇచ్చి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని కోరారు. గ్రామీణ మంచినీటి సరఫరా పథకం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సౌమ్య, వ్యవసాయ విస్తరణాధికారి ఎ.పవన్, పంచాయతీ కార్యదర్శి ఆర్.ప్రత్యూష, జీపీఓ ఎన్. సాయిలు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు రెండు చోట్ల దెబ్బతిన్నప్పటికీ ఇప్పటివరకు మరమ్మతులకు నోచుకోని తూములు

- భారీ వర్షాలు కురిస్తే తుమ్మలచెరువు కట్ట పూర్తిగా తెగిపోయే అవకాశం ఉంది
- మరమ్మతులకు నోచుకోని తుమ్మల చెరువుకట్టు కాలువ వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతుల డిమాండ్
- బీఆర్ఎస్ అధ్యక్షుడు మునుపాల శ్రీనివాస్








**జమ్మికుంటజూన్ 4 (ప్రజావాణి):**సైదాపూర్ మండలంలోని తుమ్మలచెరువు కట్టు కాలువ గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు రెండు చోట్ల దెబ్బతిన్నప్పటికీ ఇప్పటివరకు మరమ్మతులకు నోచుకోలేదని వెంకేపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు మునుపాల శ్రీనివాస్ఆందోళనవ్యక్తంచేశారుగురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలానికి ముందే చెరువు కట్టు కాలువకు మరమ్మతులు చేపట్టకపోతే భారీ నష్టం సంభవించే ప్రమాదం ఉందన్నారు మరోసారి భారీ వర్షాలు కురిస్తే తుమ్మలచెరువు కట్ట పూర్తిగా తెగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారుదీంతో సైదాపూర్ జాగిరిపల్లి ఆరేపల్లి బూడిదపల్లి సోమారం గ్రామాలకు చెందిన వ్యవసాయ భూములు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కట్టు కాలువ తెగిపోయిన రెండు ప్రాంతాల్లో మట్టి, రాళ్లతో అడ్డుకట్ట వేసి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారుఅలాగే చెరువు కట్టపై ఇరువైపులా తుమ్మచెట్లు విస్తరించి ఉండటంతో రైతులు కనీసం నడవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారుసంబంధిత అధికారులు చెట్లను తొలగించి చెరువు కట్టను బలోపేతంచేయాలని డిమాండ్.చేశారురైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి తుమ్మలచెరువు కట్టు కాలువ మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని మునుపాల శ్రీనివాస్ కోరారు

# ఇంచార్జి మంత్రి చొరవ.. ధాన్యం నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

● దేవులపల్లి యాదగిరి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్





**నంగునూరు,ప్రజావాణి జూన్ 4:**ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి డాక్టర్ వివేక్ వెంకట్ స్వామి ప్రత్యేక చొరవతో ధాన్యం నిల్వ చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. గట్లమల్యాల, పాలమాకుల గ్రామాల్లో ఉన్న గోదాములను ధాన్యం నిలువ చేసేందుకు మంత్రి ఆదేశాలతో జిల్లా కలెక్టర్ కేటాయించారని చెప్పారు. ఈ మేరకు గురువారం ధాన్యాన్ని ఈ గోదాముల్లో నిలువ చేసే కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి దేవులపల్లి యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గట్లమల్యాల,ఖాతా,అంక్షాపూర్, ముండ్రాయి, రాజగోపాల్ పేట గ్రామాలలోని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేస్తామని చెప్పారు. బియ్యపు మిల్లుల్లో ధాన్యానికి సరిపడా స్థలం లేకపోవడంతో వారు ధాన్యాన్ని దింపుకోవడానికి అంగీకరించడం లేదన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి నష్టం జరగకుండా గిడ్డంగుల్లో నిల్వ చేయాలని నిర్ణయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పీఏసీఎస్ లు, డ్వాక్రా మహిళా గ్రూప్ లకు ఎలాంటి సబంధం లేకుండా ప్రభుత్వం నేరుగా కొనుగోళ్ళు చేసి డబ్బులు చెల్లించదాం తో పాటు,ప్రభుత్వ గోదాములలో నిల్వలు చేసి రైతులను ఆదుకోవాలని నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖాతా సర్పంచ్ పుల్లూరు సోని మహేశ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పయ్యావుల లింగం, జీపీవోలు మమత, రమేశ్, ఉపసర్పంచులు, తిప్పని శ్రీనివాస్, ఏటి చంద్రం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గాండ్ల రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ గంగుల రవి, కరెడ్ల వెంకట్ రెడ్డి, డ్వాక్రా మహిళా సంఘాల సీసీలు, కాంగ్రెస్ నాయకులు బస్వరాజు రాములు, ఆరెపల్లి సురేశ్, రాజు, చంద్రం పాల్గొన్నారు.

# విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి -- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

● ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 04**పెద్దపల్లి: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల కొరత, ఫర్నిచర్ లేకపోవడం, ఇతర విద్యా సౌకర్యాల లోపం విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, నోట్‌బుక్స్‌తో పాటు ఇతర విద్యా సామగ్రిని అందించేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైతే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# గురుకుల విద్యాసంస్థల అవసరాల కొనుగోలుకు సీల్డ్ టెండర్ల ఆహ్వానం...!

- టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ జిల్లా సమన్వయ అధికారి సునీత





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** 2026–27 విద్యా సంవత్సరానికి గాను ఖమ్మం జిల్లా పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సమాఖ్య (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ) ఆధ్వర్యంలోని 13 గురుకుల పాఠశాలలు, ఒక మహిళా డిగ్రీ కళాశాలలో అవసరమయ్యే కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్, మటన్, కేటరింగ్ సేవలు, స్టేషనరీ సామగ్రి, ల్యాబ్ మెటీరియల్ కొనుగోలు నిమిత్తం అధీకృత డీలర్లు, సరఫరాదారులు, ఆసక్తి గల వ్యక్తుల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ జిల్లా సమన్వయ అధికారి ఎం. సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సత్తుపల్లి, తిరుమలాయపాలెం, ముదిగొండ బాలుర గురుకుల పాఠశాలలు, వైరా, కల్లూరు, అడవిమల్లెల, టేకులపల్లి, అంబేద్కర్ జూనియర్ కళాశాల, నేలకొండపల్లి, ఎర్రుపాలెం, మధిర, కూసుమంచి, దానవాయిగూడెం బాలికల గురుకుల పాఠశాలలు, ఖమ్మంలోని మహిళా డిగ్రీ కళాశాల అవసరాల కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కూరగాయలకు రూ. 60,000, కేటరింగ్ సేవలకు రూ. 1,00,000, పండ్ల సరఫరాకు రూ. 70,000, స్కిన్‌లెస్ చికెన్, మటన్ సరఫరాకు రూ. 70,000, స్టేషనరీ సామగ్రికి రూ. 1,00,000, ల్యాబ్ మెటీరియల్‌కు రూ. 40,000 ధరావత్ నిర్ణయించినట్లు తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులకు ధరావత్ మొత్తంలో 40 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు రూ. 1,000 డిమాండ్ డ్రాఫ్ట్‌ను ప్రిన్సిపాల్, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ (బాలికలు), టేకులపల్లి, ఖమ్మం పేరిట ఎస్‌బీఐ బ్యాంకులో చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారాలను పొందవచ్చని తెలిపారు. టెండర్ ఫారాలు జూన్ 6 నుండి జూన్ 16 వరకు కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పూర్తి చేసిన సీల్డ్ టెండర్లను జూన్ 17 సాయంత్రం 4.00 గంటలలోపు టెండర్ బాక్సులో వేయాలని, గడువు అనంతరం టెండర్లు స్వీకరించబడవని స్పష్టం చేశారు. అందిన టెండర్లను జూన్ 18 ఉదయం 10.30 గంటలకు ఖమ్మంలోని నూతన ఐడీఓసీ భవనంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కొనుగోలు కమిటీ సమక్షంలో తెరవనున్నట్లు తెలిపారు. టెండర్లకు సంబంధించిన తేదీలు, విధివిధానాలు, షరతులలో మార్పులు చేయడం, రద్దు చేయడం లేదా వాయిదా వేయడం వంటి అంశాల్లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్‌కు పూర్తి అధికారాలు ఉన్నాయని తెలిపారు. టెండర్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా సమన్వయ అధికారి ఎం. సునీత సూచించారు.

# మృతుని అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సాయం



**నంగునూరు, ప్రజావాణి, జూన్ 4:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం, వెంకటాపూర్ కు చెందిన తడ్కపల్లి పోచయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పోచయ్య అంత్యక్రియల నిమిత్తం రూ. అయిదు వేల ఆర్థిక సహాయం అందించారు. గురువారం గ్రామ సర్పంచి రేకులపల్లి సంతోష్ రెడ్డి ద్వారా ఈ డబ్బులను పంపించారు. హరీశ్ రావు ఆదేశాల మేరకు సర్పంచి రేకులపల్లి సంతోష్ రెడ్డి తడ్కపల్లి పోచయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం రూ. అయిదు వేల ఆర్థిక సహాయం అందించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగు రాజు గౌడ్, ఉప సర్పంచి గుండెల్లి కవిత రాజు, వార్డు సభ్యులు దుంబాల సాయి కిరణ్ గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రేకులపల్లి కోటీశ్వర్ రెడ్డి, తడ్కపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కుర్వగూడలో ఘనంగా బొడ్రాయి బోనాలు

- సంధ్య మల్లికార్జున్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు

**షాబాద్ //జూన్ 04(ప్రజావాణి )** షాబాద్ మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో బొడ్రాయి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామా సర్పంచ్ సంధ్య మల్లికార్జున్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాల మధ్య ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయి. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, పంటల సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి...

- ఉపాధి అవకాశాల ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయి.
- రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 04** మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో జిల్లా మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ , జిల్లా పరిశ్రమల కేంద్రం , వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ , రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), ప్రధాన బ్యాంకర్ల సమన్వయ శాఖకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారత , జీవనోపాధి అభివృద్ధి , స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ , నైపుణ్యాభివృద్ధి మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ వినియోగంపై విస్తృతంగా చర్చించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న రుణాలు , సబ్సిడీలు , శిక్షణా కార్యక్రమాలు , ఉపాధి అవకాశాలు , మార్కెటింగ్ సదుపాయాలు , ఇతర ప్రోత్సాహక పథకాల వివరాలను మహిళా సంఘాల సభ్యులకు తెలియజేశారు. మహిళా సంఘాలు సంప్రదాయ వృత్తులకు మాత్రమే పరిమితం కాకుండా ఆధునిక అవసరాలకు అను గుణంగా నూతన వ్యాపార అవకాశాలను అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ , డిజిటల్ సేవలు , సూక్ష్మ పరిశ్రమలు , పర్యావరణ హిత ఉత్పత్తుల తయారీ , సేవా రంగం , ఇతర ఆదాయ వనరులపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలలో అమలవుతున్న అన్ని పథకాల సమాచారాన్ని ఒక సమగ్ర పుస్తక రూపంలో రూపొందించి అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ పుస్తకం ద్వారా మహిళలు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పొందడంతో పాటు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మహిళా సంఘాల అభివృద్ధి , జీవనోపాధి కార్యక్రమాల పురోగతి , ప్రభుత్వ పథకాల అమలుపై ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం పెంపొందించి మహిళా సంఘాలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం ద్వారా మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ మరియు ప్రభుత్వ పథకాల సమర్థ వినియోగానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , ఎల్ డి ఎం వీరన్న ,ఏ డి జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్ , వ్యవసాయ అధికారి రమణారెడ్డి , హార్టికల్చర్ అధికారి హేమలత , జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కందుకూరి రేణుక , జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి , కోశాధికారి అలివేలు , జిల్లాలోని అన్ని మండల మహిళా సమాఖ్యల అధ్యక్షులు , ప్రతినిధులు , స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు

# షాబాద్ డిప్యూటీ తహశీల్దార్‌గా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

**షాబాద్, జూన్ 04(ప్రజావాణి ):** షాబాద్ మండల డిప్యూటీ తహశీల్దార్‌గా రవికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రవికుమార్ మాట్లాడుతూ...మండల ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని రవికుమార్‌కు అభినందనలు తెలియజేశారు. మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# అధికారులకే సవాలుగా నిలిచిన మంతిని మట్టి మాఫియా



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంథని పట్టణంలో మట్టి మాఫియా రోజురోజుకు పెరిగిపోతుంది అధికారుల నిర్లక్ష్యం వలన అడ్డు అదుపు లేకుండా మట్టి తవ్వకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి వ్యవసాయ భూములు చెరువులు, వాగులు ప్రభుత్వ భూముల నుంచి అనుమతులు లేకుండా మట్టి మాఫియా కార్యకలాపాలు అధికారులకు సవాలుగా నిలిచాయి గ్రామాల్లో రాత్రి వేళల్లో భారీ యంత్రాలతో ట్రాక్టర్లు టి ప్పర్ల ద్వారా అడ్డగోలుగా అక్రమంగా సంపాదిస్తున్నారు అక్రమ తవ్వకాల వల్ల వ్యవసాయ భూముల సారవంతత తగ్గిపోవడంతో భూగర్భ జలాల పై కూడా ప్రభావం పడుతుంది ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదు రాజకీయ అండదండలతో మట్టి మాఫియా మరింత రెచ్చిపోతుంది జిల్లా కలెక్టర్ ఎంత చెప్పినాకూడా అధికారులు గానీ మట్టి మాఫియా వాళ్ళు గానీ పట్టించుకోవడం లేదు మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలంటే ప్రజల సహకారంతోపాటు అధికార యంత్రాంగం సక్రమంగా పనిచేస్తే మట్టి మాఫియా ఆగిపోతుంది

# కురిసిన వర్షానికి 26వ వార్డు డ్రైనేజీ సమస్యపై ప్రజల ఆవేదన

- వర్షం పడితే మురుగు నీరు రోడ్లపైకి రావడం అభివృద్ధికి నిదర్శనం కాదు







**జమ్మికుంట జూన్ 4 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోనికురిసిన వర్షానికి జమ్మికుంట 26వ వార్డులో తుమేటి సమ్మిరెడ్డి ఇంటి సమీపంలో, అలాగే వాటర్ ప్లాంట్ దగ్గర డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపైకి ప్రవహించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారుప్రగతి పాలన పేరుతో సభలు సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. 26వ వార్డులో ప్రతి వర్షానికి ఇదే పరిస్థితి నెలకొని ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తమవుతోందిఈ సమస్యపై ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతులు అందించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం బాధాకరం అందువల్ల మున్సిపల్ పాలకవర్గం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని 26వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారువర్షం పడితే మురుగు నీరు రోడ్లపైకి రావడం అభివృద్ధికి నిదర్శనం కాదు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే నిజమైన ప్రగతి

# పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యాన్ని విద్యార్థులు గుర్తించి ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలి

- పెద్దపల్లి అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 04** ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా అవగాహన కార్యక్రమం, వ్యాసరచన పోటీలు మంథని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పర్యావరణ అవగాహన –– ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రజా పాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఇంచార్జ్ జిల్లా అటవీ అధికారి ఎం. నవీన్ రెడ్డి, ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు మంథని రేంజ్ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమం, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు పెద్దపల్లి అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, అడవులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జీవవైవిధ్య పరిరక్షణకు అటవీ సంపద ఎంతో అవసరమని, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో, భూగర్భ జలాల సంరక్షణలో, స్వచ్ఛమైన గాలి అందించడంలో అడవుల ప్రాధాన్యం అత్యంత కీలకమని వివరించారు. "పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యం" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రకృతి పరిరక్షణ పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందిం చుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జి. కొమురయ్య, స్ట్రైక్ ఫోర్స్ ఎఫ్ఎస్ఓ ఎస్.డి. రహీమతుల్లా, ఫారెస్ట్ బీట్ అధికారులు డి. శ్రావంతి, ప్రదీప్, సహాయ శాస్త్రవేత్త పి. కనకజ్యోతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె. రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి. శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషితో మంచిర్యాల ప్రాంతానికి భారీ వరం

- ఎన్‌హెచ్-63 నాలుగు లేన్ల విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 4:** పెద్దపల్లి మంచిర్యాల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మంచిర్యాల ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేసిన నిరంతర కృషి ఫలితంగా ఆర్మూర్––జగిత్యాల––మంచిర్యాల జాతీయ రహదారి (ఎన్‌హెచ్–63)ను నాలుగు లేన్లుగా విస్తరించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ రహదారి విస్తరణతో మంచిర్యాల జిల్లా అభివృద్ధికి కొత్త ఊపు రానుంది. లక్షెట్టిపేట, మంచిర్యాల, జైపూర్, చెన్నూర్ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానుండగా, సింగరేణి, ఎన్టీపీసీతో పాటు ఇతర పారిశ్రామిక ప్రాంతాలకు సరకు రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రాజెక్టు ఆమోదం కోసం ఎంపీ గడ్డం వంశీకృష్ణ గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. పార్లమెంట్‌లోనూ, కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికీ ఈ రహదారి విస్తరణ అవసరాన్ని తీసుకెళ్లారు. మంచిర్యాల ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్, పారిశ్రామిక అభివృద్ధి, ప్రజల రవాణా అవసరాలను వివరించి ప్రాజెక్టుకు ఆమోదం ఇవ్వాలని పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం మంచిర్యాల జిల్లా తెలంగాణలోని ప్రధాన పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాలతో మరింత మెరుగైన అనుసంధానాన్ని పొందనుంది. ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించడం పట్ల ఎంపీ గడ్డం వంశీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు మంచిర్యాల జిల్లా అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి తన కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు

## "ఉత్తమ సేవా పథకం గ్రహీత ఎస్సై సందబోయిన శ్రీనివాస్ యాదవ్ గారికి యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘన సన్మానం"



**మన ప్రజావాణి ప్రతినిధి చిగురుమామిడి;** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించి "ఉత్తమ సేవా పథకం" అందుకున్న ఎస్ బి ఎస్సై సందబోయిన శ్రీనివాస్ యాదవ్ గారిని అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లేశం యాదవ్ గారు మాట్లాడుతూ.... శ్రీనివాస్ యాదవ్ గారి సేవలు ప్రజల భద్రతకు, శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రశంసించారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని ఆయన తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందబోయిన ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలతో సాన్నిహిత్యంగా వ్యవహరించి సమస్యల పరిష్కారంలో ముందుండటం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. గోకుల్ ట్రస్టు అధ్యక్షులు బబ్బూరి కుమార్ యాదవ్, టౌన్ ఉపాధ్యక్షులు కొమ్ము రవి యాదవ్, జిట్టవేణి పరుశురాములు యాదవ్ గారు, బోల్లవేణి సంతోష్ యాదవ్, బాకారపు సాగర్ యాదవ్ తదితరులు పాల్గొని శ్రీనివాస్ యాదవ్ గారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## "సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ -- పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం : ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి"



**మన ప్రజావాణి ప్రతినిధి చిగురుమామిడి** :చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ కంది తిరుపతి రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో అధిక వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక పెద్ద అండగా నిలుస్తోందని తెలిపారు. పేదల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శివ, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ తాళ్లపల్లి రాజయ్య, నాయకులు కక్కర్ల రవీందర్, కక్కర్ల వెంకటేశ్వర్లు, కక్కర్ల సంపత్, జీల సంపత్, నురుగుప్ప ఐలయ్య, జీల శ్రీకాంత్, ఎనగందుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా ఓరుగంటి ప్రభాకర్..



**కోదాడ, జూన్ 04/ ప్రజావాణి** :తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన సీనియర్ నాయకుడు ఓరుగంటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ వాసవి భవన్ లో రాష్ట్ర కమిటీ నియామకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.?ఈ సందర్భంగా ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఈ నియామకంలో పూర్తి సహకారం అందించిన రాష్ట్ర మహాసభ సీనియర్ నాయకులు ఊరే లక్ష్మణ్, జిల్లా మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమరి నారాయణరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా చైతన్యవంతులను చేసేందుకు, మహాసభ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## మృతుని కుటుంబ సభ్యులకు చెక్కునుఅందజేసిన

- ఎస్ బి ఐ బ్యాంకుజిల్లా రీజినల్ మేనేజర్ పద్మజారాణి




**జమ్మికుంట జూన్ 4 (ప్రజావాణి)**మొగుళ్ళపల్లి గ్రామానికి చెందిన మర్రి శ్రీనివాస్ రైల్వేలో పనిచేస్తూ విద్యుత్ ఘాతానికి (కరెంట్ షాక్) గురై మరణించారు. ఆయనకు ఎస్‌బీఐ ఎస్ బి ఐ జమ్మికుంట శాఖలో రైల్వే శాలరీ ప్యాకేజ్ ఖాతా ఉంది. ఈ నేపథ్యంలో ఎస్‌బీఐ కరీంనగర్ జిల్లా రీజినల్ మేనేజర్ పద్మజారాణి ఒక కోటి రూపాయల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు మరణించిన కుమారుడు లేని లోటులో ఈ సొమ్ము తమ కుటుంబానికి ఎంతో గొప్ప ఆర్థిక సహాయమని కుటుంబ సభ్యులు భావించారుఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ కొసరి ప్రసాద్ బ్రాంచ్ మేనేజర్ సంజీవ్ కుమార్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ కుక్కర్ పేలడంతో ఇంటి రేకులు ధ్వంసం





**నల్లబెల్లి, జూన్ 4 ప్రజావాణి** :నల్లబెల్లి మండలంలోని శనిగరం గ్రామంలో గ్యాస్ పొయ్యిపై ఉంచిన రైస్ కుక్కర్ పేలడంతో ఇంటి రేకులు ధ్వంసమైన ఘటన చోటుచేసుకుంది. ఇంటి యజమాని ఆవునూరి సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం, ఆయన భార్య లక్ష్మి వంట చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు రైస్ కుక్కర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలింది. పేలుడు తీవ్రతకు ఇంటిపై ఉన్న రేకులు ఎగిరిపోయి దెబ్బతిన్నాయి. అయితే ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఉన్నవారు అప్రమత్తంగా బయటకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపగా, వంట సామగ్రిని వినియోగించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని గ్రామస్థులు సూచిస్తున్నారు.

# ధాన్యం బస్తాల దిగుమతికి అంగీకరించని మిల్లర్లు

- తరుగు విధిస్తేనే దింపుకుంటామని స్పష్టీకరణ
- ట్రాక్టర్లలో ధాన్యం బస్తాలతో తహశీల్దార్ కార్యాలయానికి రైతులు







**నంగునూరు, ప్రజావాణి జూన్ 4:**తూకం వేసి పంపిన వడ్లను దిగుమతి చేసుకోవడానికి బియ్యపు మిల్లు యజమాని అంగీకరించక పోవడంతో ట్రాక్టర్ల లోడు రైతులు గురువారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. నంగునూరు మండలం ఘనపురం గ్రామానికి చెందిన రైతుల వడ్లను కొనుగోలు కేంద్రంలో తూకం వేసి చిన్నకోడూరు మండలంలోని రామునిపట్లలోని ఓ బియ్యపు మిల్లుకు పంపారు. తరుగు విధిస్తేనే వడ్ల బస్తాలను దింపుకుంటామని మిల్లు యజమానులు స్పష్టం చేశారు. దీనికి రైతులు అంగీకరించక పోవడంతో బస్తాలను దింపుకునేందుకు మిల్లు యజమాని ససేమిరా అన్నారు. దీంతో కడుపు మండిన రైతులు వడ్ల లోడుతో ట్రాక్టర్లను తీసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. తహశీల్దారు ప్రవీణ్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. తహశీల్దారు ప్రవీణ్ రెడ్డి రైతుల ఫిర్యాదు మేరకు వెంటనే బియ్యపు మిల్లుకు ఫోన్ చేశారు. బస్తాకు 44 కిలోల తూకం వేస్తే ఎంతైనా కొంటామని మిల్లు యజమాని సమాధానం ఇచ్చారు. దీంతో గట్లమల్యాల గిడ్డంగుల శాఖకు చెందిన గిడ్డంగిలో ధాన్యం బస్తాలను దింపేందుకు తహశీల్దార్ చర్యలు తీసుకున్నారు. తరుగు విధిస్తేనే బస్తాలను దింపుకుంటామని చెప్పిన బియ్యపు మిల్లుపై నిబంధనల మేరకు అవసరమైన చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తామని తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి చెప్పారు.

# నేటి నుంచి పెరుగనున్న భూముల ధరలు...!



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 04** :తెలంగాణలో సవరించిన భూముల మార్కెట్ విలువలు నేటి నుంచి అమల్లోకి వస్తాయని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూముల విలువల సవరణ శాస్త్రీయంగా హేతు బద్ధంగా చేపట్ట మన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం మార్కెట్ పరిస్థి తుల మేరకు కొత్త విలువలు ఉన్నాయన్నారు. నిపుణుల సూచనలు అధికారుల సలహాలతో ఈ నిర్ణయం తీసు కున్నట్లు చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాంతాల వారీగా మార్కెట్ ధరలు రిజిస్ట్రేషన్లు పరిశీలించామన్నారు. వాస్తవ మార్కెట్ విలువలకు , ప్రభుత్వ విలువలకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉండడం వల్ల భూ లావాదేవీల్లో అనేక సమస్యలు ఉత్పన్నమ య్యాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ పరిస్థితులను సరి దిద్దేందుకు రాష్ట్రంలోని 144 సబ్ రిజి స్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువల పునఃసమీక్ష చేశామని వివరించారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధికి ఉన్న అవకాశాలు, వృద్ధి రేటు ,ఇటీవల జరిగిన భూముల లావాదేవీలు,వేలం పాటలు , డిమాండ్ , కొత్త రహదారులు , కారిడార్లు , ఓఆర్ఆర్ , రీజినల్ రింగ్ రోడ్డు ,పారిశ్రామిక ప్రగతి , మౌలిక వసతుల విస్తరణ వంటి అంశా లను పరిగణనలోకి తీసుకొని విలువలను నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే అధిక మార్కెట్ విలువలు ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి పెంపు ప్రతి పాదించ లేదని చెప్పారు.కోర్ అర్బన్ రీజియన్ క్యూర్,హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ, రాష్ట్రం లోని ఇతర ప్రాంతాల్లో వ్యవసాయ భూము లు , ఫ్లాట్లు , ప్లాట్లకు కనీస ప్రాథమిక ధరలనూ నిర్ణయించి నట్లు మంత్రి తెలిపారు.

# పలాస నుంచి ఒడిశా వరకు గుట్టుచప్పుడు కాకుండా తరిస్తున్న రేషన్ బియ్యము

- మిల్లులపై కాన ఎష్త్రరాని అధికారులు పర్యవేక్షణ ఎక్కడ?
- పలాస కేంద్రంగా రేషన్ బియ్యము ఇతర రాష్ట్రాలకు భారీగా ఎగుమతి జరుగుతున్నాయి.







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ పలాస జంతపట్టణల్లో నీ నిరుపేద కుటుంబాలకు ఆకలికి అలమటించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ సన్న బియ్యం అందిస్తున్నాయి. అయితే ఈ బియ్యం కూడా పక్కదారి పడుతున్నాయి. ప్రతి నెలా ఒకటే తేది నుంచి 15 తేదీ వరకు బియ్యాన్ని రైస్ మిల్లులకు కొందు డీలర్లు, అలాగే కొందరు బియ్యం వ్యాపారులు లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీలు లేకపోవడంతో అక్రమాలు ఎక్కువవుతు న్నాయి. కొందరు రైస్ మిల్లర్ల యజమానులే కొందరు డీలర్లను అక్రమాలకు పాల్పడేలా ప్రొత్సహిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి కరీంనగర్ శివారు ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. అయితే అక్రమంగా తరలించిన రేషన్‌బియ్యాన్ని ఎవరూ గుర్తించకుండా ముందుగానే మిల్లుల యజ మానులకు దళారులు చరవాణి ద్వారా సమాచారం ఇస్తారు. ఆటో, ఇతర వాహనాల్లో రేసన్‌బియ్యాన్ని గుర్తించకుండా ఇతర బ్యాగుల్లోకి మార్చి మిల్లులకు వెళ్లగానే అక్కడా ఎవ్వరూ గుర్తించకుండా బియ్యాన్ని ఆడించి సంచుల్లో మార్చి నిల్వ చేస్తున్నారు. ప్రజా పంపిణీ బియ్యం అక్రమంగా తరులుతున్నా పౌరసరఫరాల, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు కనిపించడం లేదు. పంపిణీ చేసిన బియ్యాన్ని కొందరు డీలర్లు కిలోకు రూ.17నుంచి 22 వకు కార్డు దారుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. అంతే కాకుండా రోజూ ఉదయం బైక్‌లపై వచ్చే వారు 18 రూపా యలకు కొనుగోలు చేస్తున్నారు. చాలా మంది లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకోవడమే కానీ వాటిని ఉపయోగించుకోవడం లేదు. ఆ బియ్యాన్ని దళారులకు, డీలర్లకు అప్పజెప్పుతున్నారు. ఈ బియ్యం గుట్టు చప్పుడు కాకుండా రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు సమాచారం. ప్రఉంది జిల్లా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ అసలు విషయం బయటకు తేవాలని ప్రజలు కోరుతున్నారు..

# షాబాద్‌లో మూగబోయిన నిఘా నేత్రాలు... దొంగలకు వరంగా మారిన సీసీ కెమెరాలు

- సీసీ కెమెరాలు వంద శాతం... ఫలితం సున్నా
- మండల కేంద్రంలో పనిచేయని కెమెరాలు
- దొంగల బెడదను నివారించడం ఎలా?
- భయాందోళనలో ప్రజలు



**షాబాద్// జూన్ 04( ప్రజావాణి)**షాబాద్ మండల కేంద్రంలో ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రస్తుతం నిర్వీర్యంగా మారాయి. మండలంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, వ్యాపార ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు పనిచేయకపోవడంతో నేరస్తులకు అదుపు లేకుండా పోతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు,ప్రజాప్రతినిధులు భారీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అప్పట్లో "షాబాద్ మొత్తం నిఘా నేత్రాల పర్యవేక్షణలో ఉంటుంది" అని ప్రకటించినా, ప్రస్తుతం వాటిలో చాలా వరకు పనిచేయకపోవడం గమనార్హం. వంద శాతం కెమెరాలు ఉన్నా, ఫలితం మాత్రం శూన్యంగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగాబస్టాండ్ పరిసరాలు, మార్కెట్ ప్రాంతం, బ్యాంకులు, పాఠశాలల వద్ద ఉన్న కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగతనాలు, అనుమానాస్పద కదలికలను గుర్తించడం కష్టమవుతోంది. ఇటీవల చోటుచేసుకుంటున్న చోరీ ఘటనల నేపథ్యంలో ప్రజల్లో భయం నెలకొంది. రాత్రి వేళల్లో బయటకు వెళ్లేందుకు కూడా కొందరు వెనుకాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నేరాలను అరికట్టడంలో పోలీసులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నేరస్తులను గుర్తించడానికి కీలకంగా ఉపయోగపడే దృశ్యాలు అందుబాటులో లేకపోవడం దర్యాప్తును ప్రభావితం చేస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పనిచేయని కెమెరాలను మరమ్మతు చేసి తిరిగి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. భద్రత కోసం ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిజంగా పనిచేస్తేనే ప్రజలకు రక్షణ కలుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా పాలన కార్యక్రమం



**మన ప్రజావాణి , మందమర్రి:- మే 4**ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా కాంగ్రెస్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె రాజు లు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మూడో వార్డు ఎస్వీ టెంపుల్ ఏరియాలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి మున్సిపాలిటీ వార్డు అధికారి లింగయ్య, మెప్మా ఆర్పి లత తో కలిసి హాజరై, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పని చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాప్రాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జూన్ 4,6,8,10 తేదీలలో నాలుగు రోజులపాటు ప్రత్యేక సభలు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు పచ్చిక తేజ,ఎల్కటూరి రాజు, దేశమల్ల సిద్ధార్థ, సుందిళ్ల ప్రవీణ్, బండ రాకేష్, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడపల్లిలో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" గ్రామసభ

**నల్లబెల్లి, జూన్ 4 ప్రజావాణి:** నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ ఆరం సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి హాజరై గ్రామ సమస్యలు, అభివృద్ధి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం, వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వరదల నిర్వహణ, భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొంటూ వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణ, వైద్యాధికారి, వ్యవసాయ మరియు పంచాయతీరాజ్ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యాల సాధనకు గ్రామసభలు వేదికలుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో గ్రామాభివృద్ధిపై విస్తృత చర్చ





నల్లబెల్లి, జూన్ 4 (తెలుగు ప్రభ):
నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ ఆరం సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి హాజరై గ్రామ సమస్యలు, అభివృద్ధి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం, వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వరదల నిర్వహణ, భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొంటూ వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణ, వైద్యాధికారి, వ్యవసాయ మరియు పంచాయతీరాజ్ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యాల సాధనకు గ్రామసభలు వేదికలుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# పట్టణంలో విజయవంతంగా ప్రజాపాలన కార్యక్రమం

**మన ప్రజావాణి, మందమర్రి:- మే 4** పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం గురువారం పట్టణంలో విజయవంతమైందని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని వార్డు లు 1, 2, 3, 4, 5, 6 లలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాపాలన ప్రగతి నివేదికతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా వర్షాకాల సన్నద్ధతపై చర్యలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాల సన్నద్ధత చర్యలో భాగంగా కాలువలు శుభ్రపరచడం, పూడిక తొలిగింపు, తాగునీటి సరఫరా నిర్వహణకు చర్యలు చేపట్టడం




జరుగుతుందని, ఏమైనా సమస్యలు ఉంటే మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. పట్టణంలో వర్షాపు నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని, పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచడం జరుగుతుందన్నారు. రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు - 2026 అమలు చేయడం జరుగుతుందని వివరించారు. జల సంచాయ్ - జన భాగీ దారి కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు వాటిని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి వసంత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, మున్సిపల్ సిబ్బంది, ఆరు వార్డుల అధికారులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కోదాడలో వినూత్న పర్యావరణ సేవా కార్యక్రమాలు:

- **సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న విజయీభవ, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్‌లు..**

**కోదాడ, జూన్ 04/ ప్రజావాణి** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటుతూ కోదాడ పట్టణంలో విజయీభవ ట్రస్ట్, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో పలు వినూత్న హరిత కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సేవా కార్యక్రమాలపై విజయీభవ ట్రస్ట్ అధ్యక్షులు, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. మొక్కలకు రక్షాబంధన్ -- 3,000 మొక్కల సంరక్షణ: మొక్కలను మన తోబుట్టువులలా భావిస్తూ వాటికి రాఖీలు కట్టే ఒక వినూత్నమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో కోదాడలోని లక్ష్మీపురం కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ, శ్రీనగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల మరియు ఉన్నత పాఠశాలల్లో సుమారు 3,000 మొక్కలను నాటడమే కాకుండా, వాటిని విజయవంతంగా సంరక్షిస్తున్నామని పేర్కొన్నారు. కిలో ప్లాస్టిక్‌కు- కిలో బియ్యం: ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయంగా పద్ధతిలో పాత ప్యాంట్లు, షర్టుల నుండి పర్యావరణానికి మేలు చేసే చేనేత/గుడ్డ సంచులను తయారు చేసి ప్రజలకు ఉచితంగా అందజేశారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టడానికి కోదాడలో "కేజీ ప్లాస్టిక్ ఇస్తే.. కిలో బియ్యం" అనే వినూత్నమైన పథకాన్ని ప్రవేశపెట్టి విజయ








వంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రకృతికి ప్రతీకగా హరిత వివాహాలు: వివాహ వేడుకలలో సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుడుతూ.. నూతన వధూవరులకు ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా, ప్రకృతికి ప్రతీకలైన మొక్కలను బహుమతిగా అందిస్తూ, వాటిని నాటించేలా ప్రోత్సహిస్తున్నామని ప్రవీణ రాజశేఖర్ వివరించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని పర్యావరణ హిత కార్యక్రమాలను మునుముందు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారము "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 04 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తేది 04.06.2026 నుంచి 10.06.2026 వరకు వార్డు సమావేశములు నిర్వహించ బడును. ఈ సమావేశములో డ్రగ్స్ నిర్మూలన, సర్ పై అవగాహనా, సీజనల్ వ్యాధులపై అవగాహనా నిర్మూలనపై సూచనలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఆవశ్యకత తదితర అంశాల పై చర్చించడం జరుగుతుంది ఇందులో భాగంగా రేపు అనగా తేదీ 04.06.2026 రోజున వార్డు నెం 4,5,6,7,8 లకు అందోల్ లోని రామాలయంలో ఉదయం 10:30 నిముషాలకు జరుగుతుంది కావున ప్రజలు ఇట్టి వార్డు సమావేశములు విజయవంతం చేయగలరు. ఈ సమావేశాము






లలో వ్యవసాయ శాఖా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత కోరుతూ వినతి



**నల్లబెల్లి, జూన్ 4 ప్రజావాణి :** నల్లబెల్లి మండల సర్పంచుల వేదిక ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామసభలకు ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో సర్పంచ్‌ను గ్రామసభ చైర్మన్‌గా గుర్తించి, గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్‌కు నివేదన పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దస్తగిరిపల్లె సర్పంచ్ పులి రమేష్ గౌడ్, ముచ్చింపుల తండా సర్పంచ్ మచ్చిక రవీందర్ గౌడ్ పాల్గొని గ్రామస్థాయిలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 4 ( ప్రజావాణి )** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమం) ఈ రోజు ( 04.06.2026) నాట్య కదంబా అకాడమీ ఆఫ్ కూచిపూడి డాన్సు, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, మూషిక వాహన, నమశ్శివాయతే, జతిస్వరం తదితర గీతాలకు సమన్విత, ప్రవస్తి, రాజేశం తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## మన డబ్బులు మన లెక్కలు యాప్ అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలి కూనవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూన్ 4.** పోలవరంజిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలంలో మన డబ్బులు మన లెక్కలు యాప్ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాడవల్లి భాస్కరరావు పిలుపు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (SHG) మహిళల కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టిన మన డబ్బులు మన లెక్కలు (MDML) యాప్ కార్యక్రమాల్లో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పాల్గొనాలని కూనవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాడవల్లి భాస్కర రావు గారు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: పూర్తి పారదర్శకత: ఈ యాప్ ద్వారా డ్వాక్రా మహిళలు తమ వ్యక్తిగత పొదుపులు, రుణాలు, చెల్లింపులు మరియు సంఘ ఆర్థిక లావాదేవీల వివరాలను తమ మొబైల్ ఫోన్‌లోనే సులభంగా తెలుసుకోవచ్చు. దశలవారీ విస్తరణ: ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం కాగా, ఈ జూన్ నెలలో కూనవరంతో పాటు రాష్ట్రంలోని మిగిలిన 319 మండలాల్లో ఈ కార్యక్రమం విస్తృతంగా ప్రారంభం కానుంది. ప్రత్యక్ష శిక్షణ: గ్రామ స్థాయిలో నిర్వహించే అవగాహన ర్యాలీలు, గ్రామ సంఘ సమావేశాల్లో వ-నారీలు, VOA\T, CC\ సహాయంతో మహిళలకు యాప్ వినియోగంపై ప్రత్యక్ష శిక్షణ ఇస్తారుదమండలంలోని పొదుపు సంఘాల మహిళలందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ ఆర్థిక సాధికారతను బలోపేతం చేసుకోవాలని, అలాగే గ్రామాల్లో జరిగే ఈ అవగాహన కార్యక్రమాలను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని భాస్కర రావు గారు కోరారు. యాడవల్లి భాస్కర రావు, తెలుగుదేశం పార్టీ కూనవరం మండల అధ్యక్షులు

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: పోగు అశోక్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై పిలుపు

**ప్రజావాణి శాయంపేట** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని మోటివేషనల్ స్పీకర్ పోగు అశోక్ అన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సందేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి మనకు కేవలం నివాసాన్ని మాత్రమే కాకుండా శ్వాసను, ఆహారాన్ని, జీవనాధారాన్ని కూడా అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవం భూమిపై మానవాళి మనుగడకు సంబంధించిన బాధ్యతలను గుర్తు చేస్తుందని అన్నారు. ఈ ఏడాది పర్యావరణ దినోత్సవం సందర్భంగా "ప్రకృతి నుంచి స్ఫూర్తి పొందుదాం.. వాతావరణం కోసం.. మన భవిష్యత్తు కోసం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, కరువులు, ప్రకృతి వైపరీత్యాలు పర్యావరణ నిర్లక్ష్యానికి నిదర్శనాలని తెలిపారు. ప్రకృతి మనకు ఇస్తున్న హెచ్చరికలను గుర్తించి, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని పొదుపుగా వినియోగించడం, వర్షపు నీటిని సంరక్షించడం, చెట్లను నాటి వాటిని పరిరక్షించడం, వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించడం వంటి చర్యల ద్వారా పర్యావరణ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావచ్చని వివరించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. భూమి మన పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తి కాదని, మన పిల్లల నుంచి అప్పుగా తీసుకున్న సంపద అని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రకృతితో పోరాడకుండా, ప్రకృతికి రక్షకులుగా మారాలని పిలుపునిస్తూ, పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి కనీస బాధ్యతతో పాటు పవిత్రమైన విధి అని పోగు అశోక్ పేర్కొన్నారు

## ఉపాధి కూలీలకు పండ్లు మజ్జిగ పంపిణీ..

**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, జూన్ 04:** వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న కూలీలకు పండ్లు మజ్జిగ పంపిణీ, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన సందర్భంగా, గ్రామ సర్పంచ్ సుజాత ప్రహ్లాద రెడ్డి. ఆధ్వర్యంలో పండ్లు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకే ఈ ఉపాధి క్షేత్రాల వద్ద మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజయ్య, ఉప సర్పంచ్ ధర్మారెడ్డి, వార్డు సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**మన ప్రజావాణి, మందమర్రి రూరల్:- మే 4:** మండలంలోని పలు ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి స్థానిక అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి రమేష్ రాథోడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని విద్యానగర్ - ఎంపిపిఎస్, కళ్యాణిఖని - ఎంపియుపిఎస్, కోటేశ్వరపల్లి - ఎంపియుపిఎస్, రామకృష్ణాపూర్ పట్టణం - ఎంపిపిఎస్, భగత్ సింగ్ నగర్ - ఎంపిపిఎస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులు భర్తీకి 2026 - 27 విద్యా సంవత్సరానికి గాను 18 నెలల తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్, తత్సమాన విద్యార్హత పూర్తి చేసి ఉండాలని, ఆయా పోస్టులకు ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, మార్క్స్ మెమో ఆధారంగా మెరిట్ తీసుకోవడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల లోపు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ లకు ఐదు సంవత్సరాలు ఎక్స్ సర్వీస్ మెన్ లకు మూడు సంవత్సరాలు, దివ్యాంగ అభ్యర్థులకు 10 సంవత్సరాలు సడలింపు కలదన్నారు. దరఖాస్తు చేసుకునే వారు స్థానికులై ఉండాలని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను జూన్ 4 నుండి జూన్ 8 వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయాలన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామస్తుల ఐక్య సంకల్పం



**నల్లబెల్లి, జూన్ 4 ప్రజావాణి :** కొండాపురం గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయ నిర్మాణం, అభివృద్ధి కోసం గ్రామస్తులు ముందుకు వచ్చి దేవాలయ నిర్మాణ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ లలిత సమక్షంలో జరిగిన సమావేశంలో ఆలయ అభివృద్ధికి సంబంధించిన బాధ్యతలను కమిటీకి అప్పగించారు. కమిటీ గౌరవ సభ్యులుగా లలిత, కల్తీ వెంకటేశ్వర్లు ఎంపిక కాగా, కార్యనిర్వాహకులుగా అబ్బరుబోయిన ఎల్లస్వామి, నాగమల్ల కిషోర్, బొమ్మిడి కొమరారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా వాసం కన్నయ్య, కల్తీ సాంబయ్య, గూబ రాజు, కొండ వెంకటనారాయణతో పాటు మొత్తం 30 మంది గ్రామస్తులు కమిటీలో చోటు దక్కించుకున్నారు.
ఆలయ నిర్మాణం గ్రామ ఆధ్యాత్మిక వికాసానికి, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం తమ వంతు సహకారం అందించి ఆలయ నిర్మాణాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "మన ఆలయం -- మన అభిమానం" అనే సంకల్పంతో గ్రామ ప్రజలంతా భాగస్వాములు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

# ప్రశాంత్ నీల్ కి జూ..ఎన్టీఆర్ గ్రీటింగ్స్



ఇండియన్ సినిమా రేంజ్‌ను మార్చిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే 'డ్రాగన్' (ఐత్త్రుశ్రుత్రశీఅ)ను గుర్తుచేస్తూ ఎన్టీఆర్ పెట్టిన ఒక క్రేజీ పోస్ట్ ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్‌గా మారింది.ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. "పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్" అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (అంటే తెలుగులో గారూ అని అర్థం) అని సంబోధించడం ఇటు తెలుగు, అటు కన్నడ భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' పై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. థియేటర్లలో సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ అప్‌డేట్ ఎన్టీఆర్ అభిమానుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

# 'పెద్ది' మేనియా

## 'బుక్ మై షో'లో గంటకు 40వేల టికెట్స్ బుక్




ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా కనిపిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకొని హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం తెలిసిందే. రిలీజ్‌కు ముందు నుంచే టికెట్ బుకింగ్స్‌లో జోరు చూపిన చిత్రం విడుదల అనంతరం కూడా అదే కొనసాగిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో'లో 'పెద్ది'కు గంటకు 40వేల టికెట్స్ బుక్ అవుతున్నాయి. 2023లో బుక్‌మై షో ప్రవేశపెట్టిన 'అవర్లీ ట్రెండింగ్' ఫీచర్ తర్వాత.. ఈ 40 వేల మార్క్‌ను దాటిన చిత్రాల జాబితాలో ఇప్పటివరకు మూడు సినిమాలు మాత్రమే ఉన్నాయి. కల్కి 2898 ఏడీ, సలార్, పుష్ప తర్వాత స్థానంలో 'పెద్ది' నిలిచింది. మొదటిరోజే ఈ మార్క్‌ను చేరుకొని రికార్డు సృష్టించింది. కర్ణాటకలో జరిగిన ప్రీమియర్ షోల ద్వారా 'పెద్ది' భారీ వసూళ్లను సాధించి, టాలీవుడ్‌లోని పలు అగ్రహీరోల చిత్రాల రికార్డులను తిరగరాసింది. ప్రీమియర్స్‌లో రూ. 3.2 కోట్లు వసూలు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో అక్కడ ప్రీమియర్ కలెక్షన్స్ సాధించిన మొదటి తెలుగు సినిమాగా నిలిచింది. గతంలో విడుదలైన 'ఓజీ' (రూ. 2.72 కోట్లు), 'రాజా సాబ్' (రూ. 2.61 కోట్లు), పుష్ప 2 (రూ. 2.55 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముఖ్యంగా 'చికిరి చికిరి' పాట విడుదలైన రెండు వారాలకే 10 కోట్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈ పాట లిరిక్స్‌లో 'సరుకూ సామాన్లు' అనే పదంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీమ్ ఈ పదాన్ని మార్చినట్లు తెలుస్తోంది. థియేటర్‌లలో దీనికి బదులుగా 'సొగసు సింగారం' అని చేర్చారని నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఏఆర్ రెహమాన్ సంగీతం హైలైట్‌గా నిలిచింది

# చరణ్ తప్ప ఎవరు న్యాయం చేయలేరేమో



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పాన్ ఇండియా మూవీ పెద్ది థియేటర్స్ లో సందడి చేస్తోంది. రిలీజ్ కు ముందు వరకు సినిమా కథ, బుచ్చిబాబు సనా దర్శకత్వం, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ వంటి విషయాలపై చర్చ జరిగినా.. సినిమా చూసిన తర్వాత ఎక్కువ మంది మాట్లాడుకుంటున్న విషయం మాత్రం రామ్ చరణ్ నటన గురించే. పెద్దిలో రామ్ చరణ్ కేవలం హీరోగా కనిపించలేదు.. పాత్రలో జీవించేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమా మొత్తం ఆయన తన పాత్రలో పూర్తిగా ఒదిగిపోయిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా సినిమాలోని పాత్ర కోసం ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్ పై పెద్ద ఎత్తున ప్రశంసలు వస్తున్నాయి. చరణ్ మల్టీపుల్ యాంగిల్స్ లో కనిపించారని ప్రేక్షకులు చెబుతున్నారు.

కూలీగా కనిపించే సన్నివేశాల నుంచి స్పోర్ట్స్ ప్లేయర్ రోల్ వరకు ఆయన చూపించిన వేరియేషన్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందనే అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా కుస్తీ బ్యాక్ డ్రాప్ లో వచ్చే సీన్స్ కోసం ఆయన హార్డ్ వర్క్ స్క్రీన్ పై క్లియర్ గా కనిపిస్తోందని అంటున్నారు. నిజానికి స్పోర్ట్స్ డ్రామాల్లో బాడీ చేంజ్ కు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆ విషయంలో రామ్ చరణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం లుక్ మార్చుకోవడమే కాకుండా, పాత్రకు అవసరమైన ఎక్స్ప్రెషన్స్, వాకింగ్ స్టైల్, మాట్లాడే తీరు వంటి అంశాల్లోనూ భిన్నంగా కనిపించారని ప్రేక్షకులు పేర్కొంటున్నారు. అందుకే ఆ రోల్ నుమరో హీరో చేస్తే ఇదే ఎఫెక్ట్ వచ్చేదా అనే చర్చ సాగుతోంది. ఎమోషనల్ సీన్స్ లో చరణ్ యాక్టింగ్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. యాక్షన్, స్పోర్ట్స్ సీన్స్ లో తన పవర్ ను చూపించిన ఆయన.. ఎమోషనల్ సీన్స్ లోనూ బాధను నేచురల్ గా వ్యక్తపరిచారట.

ముఖ్యంగా క్లైమాక్స్ లో ఆయన యాక్టింగ్ ప్రేక్షకులను ఫిదా చేస్తోంది. కమర్షియల్ హీరోగా ఇప్పటికే మంచి గుర్తింపు ఉన్న రామ్ చరణ్.. ఇలాంటి కథను నమ్మి చేయడం గ్రేట్ అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మాస్ ఎలిమెంట్స్ కు మాత్రమే పరిమితం కాకుండా, రోల్ కు ఇంపార్టెన్స్ ఉన్న కథను ఎంచుకోవడం ఆయన కెరీర్ లో కీలక నిర్ణయంగా మారవచ్చని సినీ ఎక్స్పర్ట్స్ భావిస్తున్నారు. అలా పెద్దిని చాలామంది చరణ్ వన్ మ్యాన్ షోగా చెబుతున్నారు. డ్యాన్సులు, యాక్షన్ సీన్స్, స్పోర్ట్స్ ఎపిసోడ్స్, ఎమోషనల్ మూమెంట్స్.. ఇలా ప్రతి విషయంలో కూడా ఆయన తన ముద్ర వేసినట్లు ప్రేక్షకుల రెస్పాన్స్ చెబుతోంది.

# దురంధర్ సరికొత్త రికార్డులు

## మూవీ విజయంపై అంబానీ హర్షం



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా జియో స్టూడియోస్ నిర్మించిన 'ధురంధర్' ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం సాధించిన అసాధారణ విజయంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ హర్షం వ్యక్తంచేశారు. జియో స్టూడియోస్ సాధించిన విజయాలను అభినందిస్తూ లేఖ రాశారు. 2024లో 'స్త్రీ 2', 2025లో 'ధురంధర్', 2026లో 'ధురంధర్: ది రివెంజ్' చిత్రాలతో జియో స్టూడియోస్ వరుసగా మూడేళ్లపాటు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలను అందించి ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జియో స్టూడియోస్ విడుదల చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్స్ 'ధురంధర్', 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ కలెక్షన్లలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణలో సరికొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేశాయి' అని లేఖలో పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో వచ్చిన మొదటి భాగం, భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచి సరికొత్త రికార్డు సృష్టించిందని ముకేశ్ అంబానీ తెలిపారు. థియేటర్లలో 15 వారాల పాటు హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించాయన్నారు. ఆ తర్వాత భారీ అంచనాల మధ్య విడుదలైన రెండో భాగం.. మొదటి సినిమా నెలకొల్పిన రికార్డులన్నింటినీ బద్దలు కొట్టిందని తెలిపారు. ఇది తిరుగులేని విజయమని వ్యాఖ్యానించారు. ఈ సినిమాలు రూ.3000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి.. మొత్తం దేశ థియేట్రికల్ ఆదాయంలో 40శాతం వాటాను దక్కించుకున్నాయని ప్రశంసించారు.

----

# 10 రోజుల్లో 4 షూట్స్.. కాజల్ అగర్వాల్ గ్లామర్ కు ఫాన్స్ ఫిదా!



చందమామ కాజల్ అగర్వాల్ సోషల్ మీడియాలో ఒక్కసారిగా స్పీడ్ పెంచేసింది. గత వారం పది రోజుల్లోనే బ్యాక్ టు బ్యాక్ నాలుగు గ్లామరస్ ఫోటోషూట్స్ షేర్ చేసి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తన నడుము వంపులతో, హాట్ లుక్స్‌తో పిచ్చెక్కిస్తూ తనకున్న 26 మిలియన్ల ఫాలోవర్స్‌కు ఫుల్ విజువల్ ట్రీట్ ఇస్తోంది. కాజల్‌లో ఈ రేంజ్ గ్లామర్ డోస్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా ఫిదా అయిపోతున్నారు. జూన్‌లో 41వ వసంతంలోకి అడుగుపెడుతున్నా, ఈమె అందం ఏమాత్రం తగ్గలేదంటూ ఫ్యాన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ ఈ మధ్యకాలంలో వరుసగా ఫోటోషూట్లు వదలడం వెనుక ఒక స్ట్రాటజీ ఉందనే టాక్ ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది. ఇక తాను గ్లామర్ రోల్స్ చేయడానికి ఇప్పటికీ రెడీగానే ఉన్నాననే హింట్ ఆమె మేకర్స్‌కు ఇస్తున్నట్లు అర్థమవుతోంది. ఇక సీనియర్ స్టార్ హీరోల సరసన నటించడానికి తను పర్ఫెక్ట్ ఛాయిస్ అని నిరూపించుకోవడానికే చందమామ ఈ రేంజ్ స్పైసీ లుక్స్‌తో రెచ్చిపోతోందని ఫిలింనగర్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది.నిజానికి 2016లోనే కాజల్ కెరీర్ టాలీవుడ్‌లో కాస్త నెమ్మదించింది. ఆ సమయంలో 'జనతా గ్యారేజ్'లో ఐటమ్ సాంగ్, 'బ్రహ్మోత్సవం'లో చిన్న రోల్స్ చేసింది. కానీ, పవన్ కల్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్' ఆమెకు బ్రేక్ ఇవ్వగా.. ఆ తర్వాత చిరంజీవి రీఎంట్రీ మూవీ 'ఖైదీ నెంబర్ 150'లో హీరోయిన్ కొరత వల్ల కాజల్‌కు మంచి ఛాన్స్ దక్కింది. ఇక ఆ తర్వాత కొన్ని సినిమాలు చేసినప్పటికీ, స్టార్ హీరోల ప్రాజెక్టులు మాత్రం ఆమెకు పెద్దగా దక్కలేదు. ప్రస్తుతం షాప్ ఓపెనింగ్స్, బ్రాండ్ ప్రమోషన్స్‌తోనే ఆమె ఎక్కువగా బిజీగా ఉంటోంది.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com